ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
జగిత్యాల జిల్లా వార్తలు
5★★
శుక్రవారం 25 జూలై 2025



దివ్యాంగుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం
- మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ 8

ఇందిరమ్మ అర్బన్ కాలనీలో మౌలిక వసతులు కల్పిస్తాం

నేడు జగిత్యాలలో మంత్రి అడ్లూరి పర్యటన


జగిత్యాల, జూలై 24 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ శుక్రవారం పర్యటించనున్నట్లు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ మాకునూరి సంజయ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణ శివారులోని బూసి లక్ష్మీనారాయణ గార్డెన్స్‌లో జగిత్యాల రూరల్ మండలం కన్నాపూర్, పోరండ్ల, బాలపల్లి, హనుమాజీపేట, హైదరపల్లి, తిమ్మాపూర్, కండ్లపల్లి గ్రామాలు, అర్బన్ మండలంలోని తిప్పన్నపేట, అంబారిపేట, హస్నాబాద్, మోతే, దరూర్ గ్రామాల లబ్ధిదారులకు తెల్ల రేషన్ కార్డులను మంత్రి లక్ష్మణ్ కుమార్ పంపిణీ చేస్తారని ఎమ్మెల్యే తెలిపారు.

నేడు కొడిమ్యాలకు ఎమ్మెల్యే రాక

కొడిమ్యాల, జూలై 24 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన కొడిమ్యాలకు చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం శుక్రవారం వస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిలువేరి నారాయణ గౌడ్, మల్యాల మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు గడ్డం జీవన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రేషన్ కార్డుల ప్రొసీడింగ్ కాపీలను గ్రామపంచాయతీ ఆవరణలో మధ్యాహ్నం రెండు గంటలకు లబ్ధిదారులకు పంపిణీ చేస్తారని వారు తెలిపారు. లబ్ధిదారులు సకాలంలో హాజరై రేషన్ కార్డులను అందుకోవాలని కోరారు.

బోధనలో నాణ్యత పెంచేలా..

- రేపటి నుంచి స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు
- వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు నిర్వహణ
- వందశాతం ఉపాధ్యాయులు హాజరయ్యేలా చర్యలు
- ఏకోపాధ్యాయ పాఠశాలలు ఉన్న చోట ప్రత్యామ్నాయ ఏర్పాట్లు
- జిల్లాలో 824 ప్రభుత్వ పాఠశాలలు



జగిత్యాల, జూలై 24 (ఆంధ్రజ్యోతి): సర్కారు బడుల్లో బోధనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. పాఠశాల స్థాయిలో పటిష్టమైన పునాదులు వేయడానికి బోధనలో కొత్త పద్ధతులను అవలంభిస్తున్నారు. 2025-26 విద్యాసంవత్సరంలో అకాడమిక్ క్యాలెండర్ ప్రకారం జిల్లావ్యాప్తంగా స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు పాఠశాల విద్యాశాఖ మార్గదర్శకాలను విడుదల చేసింది. ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల పరిధిలో స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించనున్నట్లు ఉత్తర్వులల్లో పేర్కొన్నారు. 2024-25 ఎఫ్ఎల్ఎన్ అసెస్‌మెంట్‌లో నిర్మాణాత్మక సమావేశాలతో విద్యార్థుల అభ్యసనంలో పురోగతి సాధించారు. ఈనెల 26వ తేదీ నుంచి స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు ప్రారంభంకానున్న నేపథ్యంలో ప్రత్యేక కథనం..

● వందశాతం హాజరు జరిగేలా...

జిల్లాలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు 824ఉన్నాయి. ఇందులో సుమారు 57,552 మంది విద్యార్థులున్నారు. జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో 3,750 మంది ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు ఎనిమిది నెలల పాటు ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారుల (ఎంఈవో) పర్యవేక్షణలో నిర్వహించే స్కూల్‌కాంప్లెక్స్ సమావేశాలకు ఉపాధ్యాయులు వందశాతం హాజరు కావాల్సి ఉంటుంది. ప్రతీకాంప్లెక్స్ సమావేశం ముగిసిన వెంటనే తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ మొబైల్ యాప్‌లో కాంప్లెక్స్ హెచ్ఎం ఆధ్వర్యంలో మీటింగ్ మినట్స్‌ను అప్‌లోడ్ చేయాల్సి ఉంది. ఏకోపాధ్యాయ పాఠశాలలు ఉన్నచోట ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

కాంప్లెక్స్ సమావేశాలకు హాజరైన టీచర్లకు మొబైల్ యాప్ ద్వారా ఆన్‌లైన్ సర్టిఫికెట్ జనరేట్ చేయబడుతుంది. పాఠశాల విద్యాశాఖ జారీచేసిన మార్గదర్శకాలను ఎంఈవోలు, కాంప్లెక్స్ హెచ్ఎంలు, రెగ్యులర్ ప్రధానోపాధ్యాయులకు వీటిని చేరవేయాల్సి ఉంటుంది.

● 40 మందికి మించకుండా..

కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించే సమయంలో ప్రతీగదిలో 40కంటే ఎక్కువ మంది ఉపాధ్యాయులు ఉండకుండా చూసుకోవాల్సి ఉంటుంది. పాఠశాల పరిధిలో ఐఎఫ్‌సీ ప్యానెళ్లు, సబ్జెక్ట్ పాఠ్యపుస్తకాలు, టీఎల్ఎం ఉపాధ్యాయ హ్యాండ్‌బుక్కులు, వర్క్‌బుక్స్ తాగునీరు.. .

(మిగతా 8లో..)

జిల్లాలో పాఠశాలలు వివరాలు..

ప్రాథమిక పాఠశాలలు	516
ప్రాథమికోన్నత పాఠశాలలు	88
ఉన్నత పాఠశాలలు	220
మొత్తం పాఠశాలలు	824
విద్యార్థులు సంఖ్య	57,552
ఉపాధ్యాయుల సంఖ్య	3,750

చినుకు పడితే చిత్తడే..



ఇబ్రహీంపట్నం రహదారిపై నిలిచిన నీరు

ఇబ్రహీంపట్నం, జూలై 24 (ఆంధ్రజ్యోతి): వర్షం పడితే చాలు మండల కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ రోడ్డంతా గుంతలమయం, బురదమయం కావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఎర్దండి గోదావరి నదికి వెళ్లే ఈరోడ్డు మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ నుంచి స్థానిక పాత బస్టాండ్ వరకు గుంతలమయంగా తయారైంది. నిత్యం వందలాది వాహనాలు రోడ్డు గుండా ప్రయాణిస్తుంటాయి. చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రభుత్వ కార్యాలయాల్లో పనినిమిత్తం మండల కేంద్రానికి వస్తుంటారు. వర్షాకాలం వచ్చిందంటే రోడ్డుపైనే నీరు ప్రవహించి ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. రోడ్డుప్రమాదాలు జరిగిన సంఘటనలు కూడా ఉన్నాయి. చినుకు పడితే చాలు ఈ రోడ్డంతా చిత్తడిగా మారుతోంది. అధికారులు చొరవచూపి రోడ్డు బాగుచేయాలని ప్రజలు కోరుతున్నారు.

నేటి నుంచి కొండగట్టులో శ్రావణ ఉత్సవాలు



మల్యాల, జూలై 24(ఆంధ్రజ్యోతి): కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో శుక్రవారం నుంచి శ్రావణ సప్తాహ ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఈవో శ్రీకాంత్‌రావు, ఆలయ స్థానాచార్యులు కపీంధర్ ఒక ప్రకటనలో తెలిపారు. వారం రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో నిత్యం స్వామివారికి ఫలపం చామృత అభిషేకం, సహస్రనామార్చన, పట్టు వస్త్రాలంకరణ, వేంకటేశ్వర స్వామికి ఉదయం అభిషేకం, సహస్రనామార్చన, అమ్మవార్లకు అభిషేకం, కుంకుమార్చనతో పాటు ప్రత్యేక పూజ కార్యక్రమాలను ఆలయ అర్చకులు, వేద పండితులు జరుపుతారని తెలిపారు. ప్రతీరోజు సాయంకాలం వివిధ రకాల వాహన సేవపై స్వామి వారి ఊరేగింపు ఉంటుందన్నారు. దివ్య ప్రబంధం, సుందరకాండ పారాయణం, విష్ణు సహస్ర పారాయణం, హను మాన్ చాలీసా, రామభజన నిర్వహిస్తామని వివరించారు. చివరి రోజు ఈ నెల 31న ఆంజనేయస్వామి వారికి అష్టోత్తర కళశాభిషేకం, సహస్ర దీపాలం కరణతో ఉత్సవాలు ముగుస్తాయని పేర్కొన్నారు. భక్తులు ఉత్సవాలలో అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

మల్లేశ్ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటాం

- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



మల్లేశ్ కుటుంబానికి చెక్కు అందజేస్తున్న మంత్రి అడ్లూరి, ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య

వెల్గటూర్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): ఇటీవల హత్యకు గురైన సల్లూరి మల్లేశ్ కుటుంబాన్ని ప్రభుత్వపరంగా అన్నివిధాల ఆదుకుంటామని రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. వెల్గటూర్ మండలంలోని కిషన్‌రావుపేట గ్రామానికి చెందిన సల్లూరి మల్లేష్ ఈ నెల 17న హత్యకు గురికాగా ఆయన కుటుంబాన్ని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్యతో కలిసి గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కులపరంగా హత్యకు గురైని మల్లేశ్ కుటుంబానికి ప్రభుత్వ తరఫున అన్నివిధాల ఆదుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. కుటుంబంలో ఒకరికి ఉద్యోగంతో పాటు ప్రభుత్వం భూమిని అందించే విధంగా అధికారులకు ఆదేశాలు ఇస్తున్నట్లు తెలిపారు. నిందితులకు కఠినంగా శిక్షించే విధంగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం తరుపున రూ. 4,12,500 విలువ గల చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు.

●నిష్పక్షపాతంగా దర్యాప్తు జరగాలి
రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ సల్లూరి మల్లేష్ హత్య కేసును నిష్పక్షపాతంగా దర్యాప్తు జరిగేలా చూడాలని ఎస్పీని ఆదేశించారు. ఇంకా దేశంలో కులపరంగా హత్యలు జరగడం బాధాకరమని అన్నారు. మల్లేష్‌ది ముమ్మాటికి దురహంకార హత్యేనని మండిపడ్డారు. నిందితులకు కఠినంగా శిక్ష పడాలంటే ఇక్కడ పనిచేస్తున్న డీఎస్పీని బదిలీ చేసి మరో అధికారితో దర్యాప్తు జరిపించి, నిందితులను శిక్షించేలా ఎస్పీకి ఆదేశాలు ఇస్తున్నట్లు తెలిపారు. మృతుల కుటుంబానికి రక్షణగా ప్రభుత్వం, తాము ఎప్పుడు అండగా ఉంటామని అన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ జి సత్యప్రసాద్, డీఎస్‌సీడీవో రాజ్‌కుమార్, ఆర్డీవో పులి మధుసూదన్, కుల సంఘాల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

● పకడ్బందీగా విచారణ చేయాలి

వెల్గటూర్ మండలం కిషన్‌రావుపేటలో హత్యకు గురైన మల్లేశ్ హత్యపై పకడ్బందీగా విచారణ జరపాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్‌కుమార్, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్) జాతీయ కార్యదర్శి పి శంకర్, దళిత లిబరేషన్ ఫ్రంట్ (డీఎల్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మర్వాడి సుదర్శన్ వినతిపత్రం సమర్పించారు. విచారణ అధికారిగా వున్న జగిత్యాల డీఎస్పీ రఘుచందర్ కేసును తప్పు దోవ పట్టిస్తున్నందున మరో డీఎస్పీని విచారణ అధికారిగా నియమించాలని డిమాండ్ చేశారు. మల్లేష్ కుంటుంబానికి మూడు ఎకరాల భూమిని పంపిణీ చేయాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని కోరారు.

రైతులకు సరిపడా యూరియా అందించాలి
- కలెక్టర్ సత్యప్రసాద్

వెల్గటూర్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): రైతులకు సరిపడా యూరియా అందించాలని కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశించారు. గురువారం వెల్గటూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, తహసీల్దార్ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యూరియా రైతులకు సరిపడా అవసరమైన మేరకే ఇవ్వాలని, ఎవరికైనా ఎక్కువ ఇచ్చినట్లు తేలితే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఎరువులను, స్టాక్ రికార్డులను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఓపీ సేవలు, ఐపీ సేవలు రికార్డులు, ల్యాబ్ రికార్డులు, ఐపీ రికార్డులు, మెడికల్, ఫార్మసి, ఫీవర్ రిజిస్టర్లు పరిశీలించారు. డాక్టర్లు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. డెంగ్యూ మలేరియా అవసరమైన మెడిసిన్ అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. పేషంట్ల గదులలో శుభ్రంగా ఉండేలా చూడాలని పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులు ద్వారా భూ సమస్యల దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి ఆగస్టు 14లోపు పూర్తిచేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మీసేవ ద్వారా సర్టిఫికెట్లు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సూచించారు. విరాసత్‌లు కూడా పెండింగ్ లేకుండా పూర్తిచేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భాస్కర్, డీసీవో మనోజ్ కుమార్, జిల్లా వైద్యాధికారి ప్రమోద్‌కుమార్ తహసీల్దార్ శేఖర్, ఎంపీడీవో శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ రత్నాకర్, సీఈవో పూర్ణచందర్, సంతోష్, అనిల్ పాల్గొన్నారు.పాల్గొన్నారు.

యువతా మేలుకో... గంజాయి మానుకో..
- సీఐ రాంనర్సింహారెడ్డి



వెల్గటూర్ జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న సీఐ రాంనర్సింహారెడ్డి

వెల్గటూర్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): యువత మేలుకో గంజాయి మానుకో నినాదంతో మాదక ద్రవ్యాల నిర్మూలన ధ్యేయంగా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ధర్మపురి సర్కిల్ పోలీస్ ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలను నిర్వహించినట్లు ధర్మపురి సీఐ రాంనర్సింహారెడ్డి తెలిపారు. వెల్గటూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన వాలీబాల్ టోర్నీలో వెల్గటూర్ జట్టు విజేతగా నిలిచింది. రన్నర్ జట్టుగా గొల్లపల్లి జట్టు నిలిచింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఐ విజేతలకు నగదు బహుమతి తోపాటు, ట్రోఫీలను ప్రధానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని సూచించారు. యువతను చెడు ఆలోచనల నుంచి దృష్టి మళ్లించడానికి క్రీడలు ఒక రకంగా ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. స్థానిక ఎస్సై ఉమాసాగర్ వెల్గటూర్ వాలీబాల్ క్రీడాకారులకు జెర్సీలను అందజేశారు. కార్యక్రమంలో ధర్మపురి ఎస్సై ఉదయ్ కుమార్, హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు సిహెచ్.నందయ్య, ఇంచార్జ్ కొండల్ రెడ్డి, పద్మలత, సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు జగిత్యాల జిల్లా వాలీబాల్ అసోసియేషన్ సెక్రెటరీ బుచ్చిరెడ్డి, తాజుద్దీన్, క్రీడాకారులు కాంపల్లి సతీష్, మూగల సంతోష్, నక్క సురేష్, మేకల వికాస్, మూగల రాజశేఖర్ పాల్గొన్నారు.

మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం
- కలెక్టర్ సత్యప్రసాద్, ఎమ్మెల్యే మాకునూరి సంజయ్‌కుమార్



మహిళా సంఘాలకు చెక్కు పంపిణీ చేస్తున్న కలెక్టర్ సత్యప్రసాద్, ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల అర్బన్ జూలై 24 (ఆంధ్రజ్యోతి): కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ సత్యప్రసాద్ తెలిపారు. గురువారం జగిత్యాల పట్టణంలోని టౌన్ హాల్‌లో పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో 123 స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ లింకేజీ 17 కోట్ల రెండు లక్షల విలువైన చెక్కును ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌తో కలిసి అందజేశారు. దీంతో పాటు వడ్డీలేని రుణాలు 2,670 మందికి మూడు కోట్ల 11 లక్షల చెక్కును, బీమా కింద 25 మందికి 17 లక్షల 60 వేలు, ఏకరూప దుస్తులకు ఏడు లక్షల 90 వేల విలువైన చెక్కును, మహిళా సంఘాలకు చెందిన మూడు బస్సులకు రెండు లక్షల నాలుగు వేల విలువైన చెక్కును, మెప్మాలోని 120 సంఘాలకు బ్యాంక్ లింకేజి 18 కోట్ల చెక్కును 50 సంఘాలకు స్త్రీనిధి ద్వారా కోటి 26 లక్షలు, రాయికల్ మున్సిపాలిటీలో 10 సంఘాలకు కోటి 50 లక్షల విలువైన చెక్కులను అందజేశారు.

అనంతరం కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ మహిళలకు సాధికారతే లక్ష్యంగా మహిళా శక్తి కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. మహిళా సంఘాలు వారికి అందే రుణాలతో వ్యాపారాలు ప్రారంభించాలని మహిళలకు కలెక్టర్ పిలుపునిచ్చారు.

అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రతీ మహిళా సభ్యురాలికి ప్రమాద బీమా, లోన్ బీమా కల్పించామని ఎవరైనా ప్రమాదంలో మరణిస్తే 10 లక్షల రూపాయల పరిహారం అందుతుందన్నారు. సహజ మరణం సంభవిస్తే సభ్యురాలికి సంబంధించిన రెండు లక్షల వరకు రుణం మాఫీ అవుతుందన్నారు. ఏకరూప దుస్తులు కుట్టడం ద్వారా జిల్లాలో 134 మహిళలకు నూతన కుటీర వ్యాపార యూనిట్‌లు ఏర్పాటు చేశామని దీని ద్వారా ఏడు లక్షల 94 వేల రూపాయల ఆదాయం పొందిపట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఆర్డీవో రఘువరన్, ఆర్డీవో మధుసూదన్, హౌసింగ్ పీడీ ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ స్పందన, తహసీల్దార్ రామ్మోహన్ పాల్గొన్నారు.

విజిబుల్ పోలీసింగ్‌పై దృష్టి సారించాలి: ఎస్పీ



శిథిలావస్థలో ఉన్న పోలీస్‌స్టేషన్ భవనాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ అశోక్‌కుమార్

బీర్‌పూర్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించి సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎస్పీ అశోక్‌కుమార్ సూచించారు. గురువారం బీర్‌పూర్ పోలీస్‌స్టేషన్‌ను ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలు, స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల వివరాలు, రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కేసు దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని, ప్రజల ఫిర్యాదులలో ఏలాంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని ఆదేశించారు. ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉండాలని సూచించారు. బ్లూ కోల్ట్స్ పెట్రో కార్ సిబ్బంది 100 డయల్ కాల్స్‌కి తక్షణమే స్పం దిస్తూ వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా విలేజ్ పోలీస్ అధికారులు తరచుగా గ్రామాలను పర్యటిస్తూ ప్రజలతో మమేకం కావాలని, ప్రజలకు చట్టాలపై, డయల్ 100, షీ టీమ్స్, సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియమాలు తదితర అంశాల మీద అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. సిబ్బంది, అధికారులు విధులను సక్రమంగా నిర్వహిస్తే శాంతి భద్రతలు అదుపులో ఉంటాయన్నారు. వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని ఆదేశించారు. వర్షాల ప్రభావం, వరద పరిస్థితిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై ప్రజలను చైతన్యపర్చాలని సూచించారు. బీర్‌పూర్ ఎస్సై రాజు, సిబ్బంది ఉన్నారు.

వృథాగా పోతున్న కల్వల ప్రాజెక్టు నీరు


కట్ట తెగి వృథాగా పోతున్న కల్వల ప్రాజెక్టులోని నీరు

శంకరపట్నం, జూలై 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కల్వల ప్రాజెక్టు నీరు దిగువకు వృథాగా పోతోంది. రెండు సంవత్సరాల క్రితం ప్రాజెక్టుకు మత్తడి వద్ద గండిపడింది. అప్పుడు తాత్కాలిక మరమ్మతులు చేశారు. కాగా గతవర్షాకాలంలో అదేచోట మళ్లీ గండిప డింది. ప్రభుత్వం ఎలాంటి మరమ్మతు చేపట్టకపోవడంతో రైతులే గండికి కొంతదూరంలో తాత్కాలి కంగా మరమ్మతులు చేసుకున్నారు. రెండ్రోజులనుంచి కురుస్తున్న వర్షాలకు వరద ఉధృతి పెరగడంతో రైతులు నిర్మించిన తాత్కాలిక కట్ట తెగి నీరు దిగువకు వృథాగా పోతోంది.

భార్య కాపురానికి రావడం లేదని భర్త ఆత్మహత్య

జూలపల్లి, జూలై 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామానికిచెందిన జుట్టు అంజయ్య(35) అనే దివ్యాంగుడు భార్య కాపురానికి రావడంలేదని బావిలోదూకి ఆత్మహత్య చేసుకున్నాడు. అంజయ్యకు ఎలిగేడు మండలం ధూళికట్ట గ్రామానికి చెందిన శ్రీకొండ జ్యోతితో పదేళ్లక్రితం వివాహం జరిగింది. వీరికి ఒక కుమారుడు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. మూడునెలల క్రితం దంపతుల మధ్య గొడవలు జరిగాయి. అంజయ్య భార్య జ్యోతి పిల్లలను తీసుకుని తల్లిగారి ఇంటికి వెళ్లింది. అప్పటి నుంచి భార్య కాపురానికి రాకపోవడంతో ఆవేదన చెందేవాడని అంజయ్య తండ్రి వెంక టయ్య పేర్కొన్నాడు. భార్య కాపురానికి రాదేమోననే బెంగతో రెండు రోజుల క్రితం నుంచి కనిపించక పోయాడని, ఎక్కడ వెతికిన ఆచూకీ దొరకలేద న్నారు. గురువారం గ్రామశివారులోని బావిలో అంజయ్య మృతిచెంది ఉండగా గుర్తించిన గ్రామస్థులు కుటుంబసభ్యులకు సమాచారం అందిం చారు. అంజయ్య బావిలోదూకి ఆత్మహత్య చేసుకున్నాడని కుటుంబ సభ్యులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ సనత్‌కుమార్ తెలిపారు.

వ్యాన్ బోల్తా.. డ్రైవర్‌కు గాయాలు

ఇల్లంతకుంట, జూలై 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తాళ్లపెల్లి గ్రామ సమీపంలో డీసీఎం వ్యాన్ గురువారం బోల్తాపడగా డ్రైవర్ అజీజ్ గాయాల పాలయ్యాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గన్నేరువరం మండ లం వడ్లూర్ గ్రామానికి చెందిన అజీజ్ వాహనం నడపుకుంటూ వస్తుండ గా తాళ్ళపెల్లి, గూడెం గ్రామాల మధ రోడ్డు పూర్తిగా చెడిపోవడంతో అదపు తప్పి వాహనం బోల్తాపడింది. ప్రమాదంలో డ్రైవర్ గాయపడగా కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు.

రోడ్డు ప్రమాదంలో దంపతులకు గాయాలు

చొప్పదండి, జూలై 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గుమ్లాపూర్ శివా రులో జరిగిన రోడ్డుప్రమాదంలో దంపతులకు తీవ్ర గాయాలయ్యాయి. గుమ్లాపూర్ గ్రామానికిచెందిన గడుగు లచ్చయ్య, అంజలి వ్యవసాయపనులు ముగించుకొని బైక్‌పై ఇంటికి తిరిగివెళ్తున్నారు. ఈ క్రమంలో వారిని కారు ఢీకొట్టింది. దీంతో ఇద్దరికి గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం దంపతులిద్దరిని కరీంనగర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.

కుక్కల దాడిలో బాలుడికి తీవ్ర గాయాలు

గంభీరావుపేట, జులై 24 (ఆంధ్రజ్యోతి): గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో గురువారం మహన్వీ అనే మూడేళ్ల బాలుడిపై కుక్కలు దాడి చేశాయి. ఇంటి ఎదుట ఆడుకుంటుండగా కుక్కలు దాడి చేయడంతో బాలుడి తల వెనుకభాగంలో తీవ్రగాయాలు అయ్యాయి. ముందుగా సిరిసిల్ల ఆసుపత్రికి, అక్కడినుంచి కరీంనగర్‌కు బాలుడిని చికిత్స కోసం తరలించారు.

బొమ్మనపల్లిలో మూడు ఇళ్లలో చోరీ


క్లూస్‌టీంతో పరిశీలిస్తున్న ఎస్సై సాయికృష్ణ, సిబ్బంది

చిగురుమామిడి, జూలై 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బొమ్మన పల్లిలో బుధవారం రాత్రి, గురువారం ఉద యం మూడు ఇళ్లలో చోరీ జరిగిందని ఎస్సై సాయికృష్ణ తెలిపారు. ఆయన తెలిపిన వివ రాలిలా ఉన్నాయి. కన పర్తి రవీంద్రచారి గోల్డ్ స్మిత్ షాపులో 4తులాల బంగారం, వెండి, ల్యాగల రాజేశ్వరి ఇంటి తాళాలు పగులకొట్టి సుమారు 2తులాల బంగారం, 30తులాల వెండి, మచమల్ల బొందయ్య ఇంటిలో 3గ్రాములు బంగారం, 30తులాల వెండిని అపహరించి నట్లు ఎస్సై తెలిపారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు క్లూస్‌టీమ్ బృందాన్ని తీసుకు వచ్చి పరిశీలన చేశామన్నారు.

దెబ్బతిన్న కరీంనగర్-జమ్మికుంట రోడ్డు

● రాకపోకలకు అంతరాయం


మామిడాలపల్లిలో తెగిపోయిన కరీంనగర్-జమ్మికుంట రోడ్డు

వీణవంక, జూలై 24 (ఆంధ్రజ్యోతి): మండ లంలోని మామిడాలపల్లి గ్రామంలోని గొల్లపల్లిలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తాత్కలికంగా వేసిన మట్టిరోడ్డు తెగిపో యింది. దీంతో జమ్మి కుంట, కరీంనగర్‌కు మధ్య రాకపోకలు నిలిచి పోయాయి. అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో రెండు సంవత్సరాలుగా చేపడుతున్న కల్వర్టు నిర్మాణ పనులు పూర్తికాలేదు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రోడ్డు పూర్తిగా తెగిపోయింది. వాహనాలను ఇతర దారులగుండా మళ్లిస్తున్నారు.

ఎస్సారెస్పీకి స్వల్పంగా ఇన్‌ఫ్లో

● ప్రాజెక్టులోకి 2,579 క్యూసెక్కుల నీరు రాక

జగిత్యాల, జూలై 24 (ఆంధ్రజ్యోతి): శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి గురువారం వరద నీరు రావడం కొనసాగుతోంది. డ్యామ్‌లోకి 2,579 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వాటర్ వచ్చి చేరుతోంది. ఎగువప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు తోడు బాబ్లీ ప్రాజెక్టు గేట్లు ఎత్తడంతో గోదావరినీరు ప్రాజెక్టులోకి వస్తోంది. ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 80.5టీఎంసీల సామర్థ్యంకుగానూ ప్రస్తుతం 21.369 టీఎంసీ ల నీరు నిల్వఉంది. గతయేడాది ఇదేసమయానికి ప్రాజెక్టులో 24.376 టీఎంసీల నీరు నిల్వ ఉంది.


శ్రీరాంసాగర్ ప్రాజెక్టు డ్యామ్

దశాబ్దాల నిరీక్షణకు మోక్షం


గతంలో కంకర తేలిన మంగళపల్లి రోడ్డు


సుద్దాల ఎక్స్‌రోడ్డు నుంచి మంగళపల్లి వరకు నిర్మిస్తున్న తారు రోడ్డు


మంగళపల్లెలో నిర్మించిన సీసీ రోడ్డు

● నెరవేరిన మంగళపల్లి చిరకాల వాంఛ ● పూర్తికావస్తున్న తారు రోడ్డు నిర్మాణం

కోనరావుపేట, జూలై 24 (ఆంధ్రజ్యోతి) : మూడు దశాబ్దాల నిరీక్షణకు ఎట్టకేలకు మోక్షం లభించింది. కోనరావుపేట మండలంలోని మంగళపల్లి ఓ చిన్న గ్రామం. ఇక్కడ 130 కుటుంబాలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తాయి. పూల తోటలు, కూరగాయలు, మొక్కజొన్న, మిర్చి, పత్తి సాగు చేస్తారు. పంట దిగుబడులను పట్టణాలకు తీసుకెళ్లి విక్రయిస్తుం టారు. గ్రామం నుంచి రోడ్డు రాళ్లు తేలి గుంతల మయంగా మారడంతో 30 సంవత్సరాలుగా ఇబ్బందులు పడ్డారు. సుద్దాల ఎక్స్‌రోడ్డు నుంచి మంగళపల్లి వరకు కిలోమీటర్‌నర ప్రధాన రోడ్డు ఉంటుంది. గతంలో వేసిన కంకర తేలి రాళ్లతో గుంతలమయంగా మారింది. రోడ్డు బాగు చేయాలని గతంలో పాలకులకు గ్రామస్థులు మొరపెట్టుకున్నా ఫలితం కలగలేదు. గ్రామం నుంచి విద్యార్థులు సుద్దాల పాఠశాలకు వెళ్లడమే కాకుండా పట్టణాలకు కూడా వాహనాలపై వెళ్లి విద్యను అభ్యసిస్తారు. కంకర తేలిన రోడ్డు వెళ్లి ప్రమాదాలకు గురయ్యారు. 20 నెలల క్రితం ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామానికి వచ్చిన కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్ తారురోడ్డు నిర్మిస్తానని గ్రామస్థులకు హామీ ఇచ్చారు. వేములవాడ ఎమ్మెల్యేగా ఆది శ్రీనివాస్ గెలువగా, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఎమ్మెల్యేగా గెలిచిన ఆది శ్రీనివాస్ ఆరు నెలల క్రితం తారు రోడ్డు, కల్వర్టు నిర్మాణానికి కోటి 30 లక్షల రూపాయలు మంజూరు చేయించారు. ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో సదర్ కాంట్రాక్టర్ వేగవంతంగా తారు రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించి పూర్తి దశకు చేరుకున్నాయి. త్వరలో తారు రోడ్డు నిర్మాణం పూర్తి చేయనున్నారు.

కంకర తేలిన రోడ్డుతో ఇబ్బందులు పడ్డాం..

- సాండెసారి శ్వేత, మంగళపల్లి రైతు



కంకర తేలిన రోడ్డుతో చాలా రోజులు ఇబ్బందులు పడ్డాం. ప్రతిరోజు కూరగాయలు, పూలు పట్టణాలకు తీసుకెళ్లడానికి రోడ్డు బాగు లేకపోవడంతో ఇబ్బందులు పడ్డాం. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నిధులు మంజూరుచేయడంతో తారు రోడ్డు నిర్మాణం పూర్తి అవుతోంది. ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతున్నాం.

ఎమ్మెల్యే ప్రోత్సాహంతో నిధులు మంజూరు..

- ఎల్లయ్య, కోనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్



కొన్ని సంవత్సరాలుగా మంగళపల్లి ప్రజలు తారు రోడ్డు లేక ఇబ్బందులు పడ్డారు. ఎన్నికల ముందు ఆది శ్రీనివాస్ తారు రోడ్ నిర్మాణం చేయిస్తానని హామీ ఇచ్చారు. గెలిచిన తర్వాత నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేయిస్తున్నారు. దీంతో గ్రామ ప్రజల చిరకాల వాంఛ నెరవేరింది.

ప్రజల కల నెరవేరింది..

- బాదినేని బాలరాజు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు



మంగళపల్లి గ్రామ ప్రజలు ఎన్నో ఏళ్లుగా తారు రోడ్డు లేక నరకయాతన పడ్డారు. గత ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా నిధులు మంజూరు చేయలేదు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఎన్నికల ముందు మాట ఇచ్చి గెలిచిన తర్వాత ఇచ్చిన మాట ప్రకారం నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేయిస్తున్నారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు గ్రామ ప్రజలు రుణపడి ఉంటారు.

సుపారీ ఇచ్చి భర్తను హత్య చేయించిన భార్య

● రెండేళ్ల క్రితం ఘటన ● భార్య, కూతుళ్లపై వేధింపులు తాళలేకే ఘాతుకం
● కేసులో ఆరుగురు నిందితులు.. ఒకరి మృతి
● గంజాయి కేసు విచారణలో బయటపడ్డ హత్యోదంతం
● భార్యను రిమాండ్‌కు తరలించిన పోలీసులు


నిందితురాలి అరెస్టు చూపుతున్న జగిత్యాల డీఎస్పీ రఘుచందర్

మల్యాల, జూలై 24 (ఆంధ్రజ్యోతి): తాగుడుకు బానిస అయిన భర్త ఇంట్లో వస్తువులన్నింటినీ అమ్ము కుంటూ జూదం ఆడుతూ నిత్యం వేధిస్తుండడంతో తాళలేక భర్తను సుపారీ ఇచ్చి హత్య చేయించింది. ఈ ఘటన రెండేళ్లక్రితం చోటుచేసుకోగా ఇటీవల జగిత్యాల జిల్లా మెట్‌పల్లిలో గంజాయి కేసులో పట్టుబడిన వారే నాటికేసులో నిందితులుగా పోలీసులు గుర్తించారు. ఇందులో మృతుడి భార్యతో పాటు మరో అయిదుగురు నిందితులు ఉండగా ఒకరు మృతిచెందారు. గురువారం మృతుడి భార్యను పోలీసులు అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. జగిత్యాల డీఎస్పీ రఘుచందర్ మల్యాల పోలీస్‌సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సీఐ నీలం రవి, ఎస్సై నరేశ్‌కుమార్‌తో కలిసి వివరాలు వెల్లడించారు. డీఎస్పీ తెలిపిన వివ రాల ప్రకారం.. జగిత్యాలజిల్లా మెట్‌పల్లిలోని సాయి రాంనగర్ కాలనీకిచెందిన సింగం నడిపి గంగాధర్ (45)కు భార్య సంధ్య, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. గంగా ధర్ మద్యానికి బానిస అయి నిత్యం తాగుతూ ఇంట్లోని వస్తువులు అమ్మి జూదం కూడా ఆడుతూ భార్య సింగంసంధ్యను వేధిస్తుండేవాడు.

ఈ క్రమంలో కూతురుకు వివాహం చేయాలని నిర్ణయించుకోగా గంగాధర్ ఒప్పుకోకపోవడంతో సంధ్య పదివేల రూపాయలు ఇస్తా అని ఆశచూపి పెద్ద కూతురు వివాహం జరిపించింది. వివాహం అయ్యాక కూతురు అత్తగారింటికి వెళ్లి అల్లుడితో గొడవ పడుతుండడం, తనను నిత్యం వేధింపులకు గురిచేయ డంతో విసిగిపోయింది. సంధ్య ఈ విషయాన్ని తనభర్త అన్నకొడుకు సింగం గ్రాహిత్, అతని తల్లి మమతకు తెలిపింది. దీంతో గ్రాహిత్ ఓ సారి గంగాధర్‌ను మంచిగా ఉండాలని హెచ్చరించిన ప్పటికీ తీరు మార్చుకోలేదు. దీంతో తమ జీవితాలు నాశనం అవుతా యని భావించిన భార్య సంధ్య భర్తను చంపాలనే నిర్ణయానికి వచ్చింది. ఇదే విషయాన్ని గ్రాహిత్‌కు తెలిపింది. దీంతో అతను 40వేల రూపాయలు ఇస్తే హతమార్చడానికి ముగ్గురిని తీసుకువస్తానని తెలిపాడు. దీంతో సంధ్య డబ్బులు ఇవ్వడంతో మెట్‌పల్లికే చెందిన అబ్దుల్ అప్సర్, చెన్న నిఖిల్, పవన్‌కు సమాచారం అందించాడు. 12 మార్చి 2023న అద్దె కారులో గంగాధర్‌ను తీసుకొని సంధ్య, గ్రాహిత్, అబ్దుల్ అప్సర్, చెన్న నిఖిల్, పవన్, మమత కొండగట్టుకు వచ్చారు. ఓ టేకు తోట సమీపం లోకి తీసుకెళ్లి గంగాధర్‌ను మాటల్లో పెట్టి మందు తాగించారు. సంధ్య, మమత అతని కాళ్లు గట్టిగా పట్టుకోగా గ్రాహిత్, అప్సర్ వైర్ తీగతో మెడకు చుట్టి ఊపిరి ఆడకుండా గట్టిగా లాగారు. నిఖిల్ అనే యువకుడు ఎవరైన వస్తున్నారా అని చుట్టుపక్కల గమనించగా చనిపోయాడో లేదోఅని మరో యువకుడు పవన్ అక్కడే పడి ఉన్న పాత టీవీ పిక్చర్ ట్యూబ్ పగలగొట్టి గంగాధర్ మెడనుకోశాడు. తరువాత గంగా ధర్ మృతి చెందినట్లు గ్రాహిత్ నిర్ధారించుకున్న అనం తరం మృతదేహంపై అక్కడి చెత్త పోగుచేసి గంగాధర్ మృతదేహాన్ని తగులబెట్టి తిరిగి వెళ్లారు. గంగాధర్ గురించి ఎవరూ అడిగినా తాగుబోతు అని తమను వదిలివెళ్లిన్నట్లు భార్య సంధ్య చెబుతుండేది. అప్పట్లో మల్యాల పోలీసులు కేసు నమోదు చేశారు.

● గంజాయి కేసులో ఇరుక్కొని..

హత్య దృశ్యాల వీడియోలతో పట్టుబడి..

ఈ నెల 17న మెట్‌పల్లిలో పోలీసులు గంజాయి కేసులో గ్రాహిత్, అబ్దుల్ అప్సర్, చెన్న నిఖిల్‌ను అరెస్టు చేశారు. గంజాయికి సంబంధించి విచారణ జరుపుతుం డగా కొండగట్టులో గత 2023లో హత్యకు పాల్పడిన వీడియో దృశ్యాలు వారి ఫోన్‌లో లభించడంతో లోతుగా దర్యాప్తు జరుపగా తామే హత్యకు పాల్పడినట్లు తెలిపిన్నట్లు డీఎస్పీ పేర్కొన్నారు. గ్రాహిత్, అబ్దుల్ అప్సర్, చెన్న నిఖిల్‌తో పాటు పవన్ ప్రస్తుతం జైల్‌లో ఉన్నారు. కాగ కొన్నాళ్ల క్రితం మమత మృతి చెందగా మృతుడి భార్య సంధ్యను మల్యాల పోలీసులు గురు వారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. విలేక రుల సమావేశంలో డీఎస్పీతో పాటు విలేకరుల సమావేశంలో సీఐ నీలం రవి, ఎస్సై నరేశ్‌కుమార్ పాల్గొన్నారు.

పేకాటరాయుళ్లపై కేసు నమోదు

● నగదు, వాహనాలు, సెల్‌ఫోన్లు స్వాధీనం

ఎల్లారెడ్డిపేట, జూలై 24 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిపేట మండలం దుమాల గ్రామ శివారులోని కోళ్లఫారంలో పేకాట ఆడుతు న్నారనే సమాచారంతో దాడిచేశామని ఎస్‌ఐ రాహుల్‌రెడ్డి గురువారం తెలిపారు. ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకు న్నామని పేర్కొన్నారు. వారినుంచి రూ.15,280, కారు, రెండు బైక్‌లు, ఏడు సెల్‌ఫోన్లు, పేక ముక్కలను స్వాధీనపర్చు కున్నామని, కేసు నమోదు చేశామని ఎస్‌ఐ రాహుల్‌రెడ్డి వివరించారు.

ధర్మారం: మండలకేంద్రంలో పేకాడు తున్న నలుగురిని గురువారం పోలీసులు అరెస్ట్‌చేశారు. గ్రామంలోని ఓ ఇంటిలో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు ఏఎస్‌ఐ అబ్దుల్‌జలీల్ అధ్వర్యంలో పోలీసులు దాడులుచేశారు. ఇందులో నలు గురిని పట్టుకొని వారివద్ద నుంచి 10,650 రూపాయలు స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ ఎం.ప్రవీణ్ కుమార్ తెలిపారు.

విద్యుదాఘాతంతో మేక మృతి

ధర్మారం, జూలై 24 (ఆంధ్రజ్యోతి): మేతకువెళ్లిన మేకలకు కరెంట్‌షాక్ తగిలి ఒకమేక చనిపోగా 4మేకలు ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాయి. మండలం లోని కొత్తపల్లి గ్రామానికి చెందిన కొమ్ము కొమురయ్యకుచెందిన మేకలను గ్రామం లోని కాట్నాల బోరుకు తోలుకుపోగా ప్రమాదవశాత్తు ట్రాన్స్‌ఫార్మర్ తీగ తగిలి ఒక మేక చనిపోగా నాలుగు అస్వస్థతకు గురయ్యాయని తెలిపాడు.

కూతురు ప్రేమ వివాహానికి సహకరించిందని హత్యాయత్నం

● నిందితురాలికి మూడేళ్ల జైలు శిక్ష

వేములవాడ టౌన్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): తన కూతురు ప్రేమ వివాహానికి సహకరించిందనే అనుమానంతో ఓ యువ తిని బిల్డింగ్ పైనుంచి కిందకు తోసేసి హత్యాయత్నానికి పాల్ప డిన మహిళకు మూడేళ్లజైలు శిక్షతోపాటు రూ.1000 జరిమానా విధించినట్లు వేములవాడ అసిస్టెంట్ సెషన్‌కోర్టు న్యాయ మూర్తి అజయ్‌కుమార్ జాదవ్ తీర్పు వెల్లడించినట్లు పట్టణ సీఐ వీరప్రసాద్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన కోనేటి రవి, రాజమణి దంపతుల కూతురు ప్రేమలత ప్రేమవివాహం చేసుకోవడానికి వేములవాడ పట్టణం తిప్పాపూర్‌కు చెందిన జనార్దన్ కూతురు కారణమని, ఇంటికి వచ్చి మాట్లాడుతానని సదరు యువతిని రాజమణి బిల్డింగ్ పైకి తీసుకువెళ్లి కిందకు తీసేసింది. ఈ సంఘటనపై 2020 ఫిబ్రవరి 7వతేదీన రాజమణిపై వేములవాడ పోలీస్ స్టేషన్‌లో యువతి తండ్రి జనార్దన్ ఫిర్యాదు చేశాడు. అప్పటి ఎస్సై మాలకొండ రాయుడు కేసు నమోదు చేయగా, దర్యాప్తు చేసిన సీఐ వెంటకేష్ కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. దీంతో కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టగా, ప్రాసిక్యూషన్ తరపున రాజిరెడ్డి వాదించారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన అసిస్టెంట్ సెషన్ కోర్టు న్యాయమూర్తి అజయ్‌కుమార్ జాదవ్ నిందితు రాలికి 3సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ. 1000 జరిమానా విధించినట్లు వెల్లడించారు. నిందితులకు శిక్షపడేలా కృషి చేసిన సంబంధిత అధికారులను ఎస్పీ అభినందించినట్లు పేర్కొన్నారు.

గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరికి జైలు శిక్ష

కోల్‌సిటీ, జూలై 24 (ఆంధ్రజ్యోతి): గంజాయి రవాణా చేస్తూ గోదావరిఖని బస్టాండ్‌లో పట్టుబడ్డ ఇద్దరు నేరస్థులు ప్రసన్ జిత్‌రాయ్, కమలేష్ గోలలకు గురువారం పెద్దపల్లి కోర్టు ఐదేళ్ల శిక్ష, రూ.10వేల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చింది. గోదావరిఖని వన్‌టౌన్ పోలీసులు 2017లో ఆర్టీసీ బస్‌స్టాండ్‌లో పెట్రోలింగ్ చేస్తూ అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను తనిఖీ చేయగా ఒక్కొక్కరి బ్యాగ్‌లో 5కిలోల చొప్పున మొత్తం 10కిలోల గంజాయి దొరికింది. విచారణలో వీరు ఒడిశాలో గుర్తుతెలియనివ్యక్తి దగ్గర కొనుగోలు చేసినట్లు అంగీ కరించారు. అప్పటి ఇన్‌స్పెక్టర్ జీ కృష్ణ కేసునమోదు చేసి జ్యుడిషియల్ రిమాండ్‌కు పం పారు. తదుపరి నేరపరిశోధన పూర్తిచేసి చార్జ్‌షీట్ నమోదుచేశారు. జిల్లాజడ్జి కోర్టు పెద్దప ల్లిలో కేసు విచారణ జరుగగా ఇరువురి వాదనలు విని నేరం రుజువుకావడంతో జడ్జి సునీత వారికి 5సంవత్సరాల జైలుశిక్ష, ఒక్కొక్కరికి రూ.10వేల జరిమానా విధించారు. నేరస్తునికి శిక్ష పడడానికి పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాదం రమేష్ కృషిచేశారు. సాక్ష్యులను ప్రవేశపెట్టడానికి సహకరించిన ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, కోర్టుకానిస్టేబుళ్లు అరుగొండ సతీశ్‌కుమార్, పీ కోటే శ్వరరావుకు రామగుండం పోలీస్‌కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందనలు తెలిపారు.

విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తికి జరిమానా

జగిత్యాల క్రైం, జూలై 24 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఉద్యోగి విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తికి మూడు వేల జరిమానా విధిస్తూ ఫస్ట్ అడిషనల్ మెజిస్ట్రేట్ శ్రీనిజ కోహిర్ కార్ గురువారం తీర్పునిచ్చారు. మల్యాల మండలం రాంపూర్ గ్రామానికి చెందిన శేఖర్ అనే వ్యక్తి 2017 సంవత్సరంలో అప్పటి ట్రాఫిక్ ఎస్సైగా పనిచేస్తున్న లక్ష్మీనారాయణ విధులకు ఆటంకం కలిగించాడు. దీంతో ట్రాఫిక్ ఎస్సై ఫిర్యాదు మేరకు శేఖర్‌పై జగిత్యాల టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. నేరం రుజువు కావడంతో నిందితుడు శేఖర్‌కు జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు ఇచ్చినట్లు కోర్టు డ్యూటీ అధికారి రాజేశ్వర్ రావు పేర్కొన్నారు.

ఐదుగురి బైండోవర్

జగిత్యాల క్రైం, జూలై 24 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల జిల్లా కేంద్రంలో నేరాల అదుపు కోసం ఐదుగురు పాత నేరస్థులను గురువారం తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు టౌన్ సీఐ కరుణాకర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పట్టణానికి చెందిన బూసి రాజు, కొక్కు కళ్యాణ్, భారతపు రాజు, చింత రాజేందర్, బూసి మనోజ్‌లు పాత నేరస్థులని భవిష్యత్‌లో ఎలాంటి నేరాలకు పాల్పడకుండా ఉండేందుకు గాను బైండోవర్ చేసినట్లు వివరించారు.

కుటుంబ గొడవలతో బావపై కత్తితో దాడి: కేసు నమోదు

కరీంనగర్ క్రైం, జూలై 24 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ మతాశిశు కేంద్రంలో గురువారం సాయంత్రం కుటుంబసభ్యుల మధ్య జరిగిన గొడ వలో బావ పాలకుర్తి మహేష్‌పై బామ్మర్ది కాసగోని మహేష్ కత్తితో దాడి చేసి గాయపరిచాడు. రెండో టాణా సీఐ సృజన్‌రెడ్డి, ఆసుపత్రి సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. చొప్పదండి మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన కాసగోని మహేష్ తన బావ అయిన ధర్మారం మండలం దొంగతుర్తికి చెందిన పాలకుర్తి మహేష్‌పై కత్తితో దాడి చేయగా వీపు, చేయి, తలకు గాయాలయ్యాయి. ఆసుపత్రి సిబ్బంది, పేషెంట్‌లు కేకలు వేయటంతో ఇద్దరూ బయటకు పరిగెత్తారు. పాలకుర్తి శ్రావణి 3నెలల గర్భవతికాగా ఆమెను మాతాశిశు ఆసుపత్రిలో చేర్పించారు. రక్తస్రావం ఎక్కువ అవుతుండటంతో ఆసుపత్రి సిబ్బంది అబార్షన్ చేశారు. శ్రావణి భర్త పాలకుర్తి మహేష్ ఆసుపత్రికి చేరుకుని తన భార్యకు అకార ణంగా అబార్షన్ చేయించారని అక్కడ ఉన్న అత్త మామలతో గొడవపడ్డాడు. అక్కడే ఉన్న బామ్మర్ది జోక్యం చేసుకోగా అతనితో కూడా గొడవ పడ్డాడు. ఈ సమయంలోనే బావ, బావమరిదిల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. బావ అయిన పాలకుర్తి మహే ష్‌పై బావమరిది అయిన కాసగోని మహేష్ కత్తితో దాడిచేసి అక్కడి నుంచి పారిపోయాడు. కాసగోని మహేష్ మాతా, శిశు ఆసుపత్రిలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడు. సమాచారం అందుకున్న రెండో టాణా సీఐ కె సృజన్‌రెడ్డి మాతాశిశు ఆసుపత్రికి చేరుకుని శ్రావణి, ఆమె తల్లిదండ్రులను విచారిస్తున్నా రు. నిందితుడి కోసం గాలిస్తున్నారు. గాయపడిన పాలకుర్తి మహేష్ ఒకప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు సీఐ తెలిపారు. కాగా శ్రావణి మాట్లాడుతూ తన భర్త గత మూడేళ్ల నుంచి నిత్యం తనతోపాటు తన తల్లిదండ్రులతో గొడవ పడుతున్నా డని ఆరోపించింది. గురువారం సాయంత్రం కూడా తన భర్త పాలకుర్తి మహేష్ ఆసుపత్రిలో ఉన్న తన వద్దకు వచ్చి, తనతల్లి, తండ్రి, సోదరుడు మహేష్‌తో గొడవకు దిగి, కొట్టి, చంపుతానంటూ బెదిరించా డని తెలిపింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

కారు, రెండు లారీలు ఢీ: లారీ డ్రైవర్‌కు తీవ్ర గాయాలు


రోడ్డు ప్రమాదంలో ధ్వంసమైన లారీ

కోరుట్ల, జూలై 24 (ఆంధ్రజ్యోతి): కోరుట్ల పట్టణం లోని మెట్‌పల్లిరోడ్డు అష్టలక్ష్మి దేవాలయం యూటర్నింగ్ వద్ద జాతీయరహదారిపై గురువారం వేకవజామున రోడ్డుప్రమాదం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలప్రకారం.. ఆదర్శనగర్‌వైపు వెలుతున్న కారు అష్టలక్ష్మి దేవాలయ మూలమలుపు వద్ద డీవైడ ర్‌ను ఢీకొట్టింది. దీంతో కారు యజమాని కారును అక్క డే ఉంచాడు. అదేసమయంలో మెట్‌పల్లి నుంచి వస్తు న్న లారీ ప్రమాదం గమనించి రోడ్డుపై లారీని ఆపే ప్రయత్నం చేస్తుండగా వేగంగా వస్తున్న మరో లారీ ఆగుతున్న లారీని ఢీకొట్టింది. ముందున్న లారీ కారును ఢీకొట్టింది. సంఘటనలో కారు, లారీలు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. ఓ లారీ డ్రైవర్‌కు తీవ్రగాయలు కాగా స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడిచేరుకోని రోడ్డుపై ఉన్న వాహనాలను క్రేన్‌ల సహాయంతో తొల గించి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. సంఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ చిరంజీవి తెలిపారు.

కాంబోడియాలో సైబర్ మోసాలు..

105 మంది భారతీయుల అరెస్టు

» 138 ప్రాంతాల్లో కాంబోడియా పోలీసుల దాడులు

» 3,075 మంది అనుమానితుల పట్టివేత

న్యూఢిల్లీ, జూలై 24: కాంబోడియా కేంద్రంగా చైనా సైబర్ నేరగాళ్లు నిర్వహిస్తున్న కాల్ సెంటర్లపై అక్కడి పోలీసులు దాడులు జరిపారు. 15 రోజుల పాటు.. 138 ప్రాంతాల్లో జరిపిన ఈ దాడుల్లో మొత్తం 3,075 మంది అనుమానితులను అరెస్టు చేశారు. వీరిలో 105 మంది భారతీయులున్నారు. నిజానికి భారతీయులను ఉద్యోగాల పేరుతో కాంబోడియా, మయన్మార్ వంటి దేశాలకు తీసుకెళ్తున్న చైనా సైబర్ కేటుగాళ్లు.. వారిని అక్కడ నిర్బంధిస్తున్నారు. బలవంతంగా సైబర్ నేరాల కాల్ సెంటర్లు నిర్వహించేలా చేస్తున్నారు. మాట వినకుంటే.. కరెంటు షాకులివ్వడం, తిండితిప్పలు లేకుండా చేస్తూ.. హింసిస్తున్నారు. దీనిపై భారత ప్రభుత్వం పలు దఫాలుగా కాంబోడియా ప్రభుత్వంతో చర్చించింది. ఈ క్రమంలో కాంబోడియా పోలీసులు ఈ దాడులు జరిపారు. అరెస్టయిన వారిలో భారతీయులతోపాటు.. వివిధ దేశాల పౌరులు ఉన్నారు. కాగా.. ఈ దాడుల్లో అరెస్టయిన 105 మంది భారతీయులను వెనక్కి రప్పించేందుకు కేంద్ర హోంశాఖ చర్యలను ప్రారంభించినట్లు తెలుస్తోంది.

అమెరికాలో భారీగా పడిపోయిన జననాల రేటు

న్యూయార్క్, జూలై 24: అమెరికాలో సంతానోత్పత్తి దారుణంగా పడిపోతోంది. గతంలో ఎప్పుడూ లేనంత తక్కువగా గత ఏడాది జననాల రేటు నమోదైంది. 2024కు సంబంధించి వ్యాధి నియంత్రణ, నివారణ సెంటర్లు (సీడీసీ) తాజాగా విడుదల చేసిన గణాంకాల్లో సంతానోత్పత్తి తగ్గిపోయిన విషయం స్పష్టమైంది. జనాభా భర్తీ రేటు ప్రకారం సగటున ప్రతి మహిళకు 2.1 కంటే ఎక్కువగా పిల్లలు ఉండాల్సిన తరుణంలో.. అమెరికాలో జననాల రేటు 1.6 కంటే తక్కువగా నమోదైందని సీడీసీ వెల్లడించింది. 1960ల్లో యూఎస్‌లో జననాల రేటు సుమారు 3.5గా ఉంది. ఆ తర్వాత నుంచి క్రమంగా క్షీణిస్తూ వస్తోంది. జననాల రేటు తగ్గిపోతోందన్న హెచ్చరికల నేపథ్యంలో ట్రంప్ ప్రభుత్వం సంతానోత్పత్తిని పెంచడానికి ఇటీవల చర్యలు చేపట్టింది.

గర్భిణి అనుమానాస్పద మృతి

» భార్య మృతదేహంతో 3 రోజులు ఇంట్లోనే భర్త

» స్థానికులు గమనించడంతో పరారీ

బెంగళూరు, జూలై 24(ఆంధ్రజ్యోతి): బెంగళూరు నగర పరిధిలోని హెణ్ణూరు థణిసంద్రలో ఓ గర్భిణి అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. ఆమె మృతదేహంతో భర్త ఇంట్లోనే మూడు రోజులపాటు గడిపాడు. ఆ ఇంట్లోంచి దుర్వాసన రావడంతో స్థానికులు గమనించారు. దీంతో బుధవారం ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఉత్తరప్రదేశ్‌కు చెందిన శివం, ఆయన భార్య సుమన్ ఆ ఇంట్లో నివసించేవారు. శివం పెయింటింగ్ పనులు చేసేవాడు. మూడురోజుల కిందట సుమన(22) అనుమానాస్పదంగా మృతి చెందింది. ఆ రోజు శివం పనుల కోసం బయటకు వెళ్లాడు. భార్య మృతిచెందాక పనులకు వెళ్లాడా, ఆయన వెళ్లాక ఆమె మృతిచెందిందా అన్నది స్పష్టత లేదు. కానీ ఆ మరుసటి రోజు భార్య మృతదేహం వద్దే శివం గడిపినట్లు, అక్కడే మద్యం సేవించి, భోజనం చేసిన ఆనవాళ్లు ఉన్నాయి. మూడో రోజు బుధవారం ఇంటి నుంచి దుర్వాసన రావడం మొదలైంది. దీంతో స్థానికులు ఆ రోజు మధ్యాహ్నం ఇంట్లోకి వెళ్లగా.. శివం ఒక్కసారిగా అక్కడి నుంచి పారిపోయాడు. వెంటనే వారు హెణ్ణూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సుమన మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని, శివం కోసం గాలిస్తున్నారు. సుమన మృతికి కారణాలను పోలీసులు అన్వేషిస్తున్నారు.

అనిల్ అంబానీ సంస్థలపై ఈడీ దాడులు

న్యూఢిల్లీ, జూలై 24: మూడువేల కోట్ల రూపాయల బ్యాంకు రుణ మోసం, నగదు అక్రమ చలామణీ కేసు దర్యాప్తులో భాగంగా.. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు ప్రముఖ పారిశ్రామికవేత్త అనిల్ అంబానీ కంపెనీలు, ఎస్ బ్యాంకుకు చెందిన 35 కార్యాలయాలపై దాడులు చేశారు. నగదు అక్రమ చలామణీ నిరోధక చట్టం కింద 25 మందిని ప్రశ్నించారు. ఆయా కార్యాలయాల నుంచి పలు పత్రాలు, కంప్యూటర్ ఉపకరణాలను (ఎక్స్‌టర్నల్ హార్డ్ డిస్కులు, పెన్‌డ్రైవ్‌ల వంటివి) స్వాధీనం చేసుకున్నారు. 2017-2019 మధ్య 'ఎస్ బ్యాంకు' అధికారులకు రిలయన్స్ గ్రూపు కంపెనీలు లంచాలు ఇచ్చి.. ఆ బ్యాంకు నుంచి రూ.3000 కోట్ల మేర రుణాలు పొంది, ఆ రుణాలను అక్రమంగా దారి మళ్లించాయన్న ఆరోపణలపై ఈడీ దర్యాప్తు చేస్తోంది. ఆ రుణాల మంజూరుకు ఎస్‌బ్యాంకు వర్గాలు పలు నిబంధనలను ఉల్లంఘించాయని.. పాత తేదీతో రూపొందించిన రుణ మంజూరు గుర్తింపు పత్రాలను ఉపయోగించాయని.. మంజూరైన రుణాలను రిలయన్స్ గ్రూప్‌లోని పలు ఇతర సంస్థలకు, షెల్ కంపెనీలకు మళ్లించారని ఆరోపణలు రావడంతో.. ఈ వ్యవహారంపై కేంద్ర దర్యాప్తు సంస్థ(సీబీఐ) 2022 సెప్టెంబరులో రెండు కేసులు నమోదు చేసింది. ఈ రెండు కేసుల్లోనూ ఎస్ బ్యాంకు సహ వ్యవస్థాపకుడు, ఆ బ్యాంకు మాజీ ఎండీ రాణా కపూర్ పేరును సీబీఐ ప్రస్తావించింది. సీబీఐ పెట్టిన రెండు కేసులతోపాటు.. ఈ వ్యవహారానికి సంబంధించి నేషనల్ హౌసింగ్ బ్యాంక్, సెబీ, నేషనల్ ఫైనాన్షియల్ రిపోర్టింగ్ అథారిటీ, బ్యాంక్ ఆఫ్ బరోడా ఇచ్చిన నివేదికల ఆధారంగా ఈడీ రంగంలోకి దిగింది. బ్యాంకులను, షేర్‌హోల్డర్స్‌ను, ఇన్వెస్టర్లను, ఇతర ప్రభుత్వ సంస్థలను మోసం చేసి ప్రజాధనాన్ని దారి మళ్లించడానికి పక్కా ప్రణాళికతో ఈ ఫ్రాడ్‌కు రూపకల్పన చేసినట్టు ఆయా సంస్థలు ఇచ్చిన నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. అప్పట్లో రిలయన్స్ గ్రూప్ కంపెనీలకు రుణం మంజూరు కావడానికి ముందే.. ఎస్ బ్యాంకు ప్రమోటర్లు 'నగదు (లంచం)' అందుకున్నట్టుగా ఈడీ తన ప్రాథమిక దర్యాప్తులో గుర్తించిందని విశ్వసనీయవర్గాల సమాచారం. ఎస్‌బ్యాంకు వద్దే కాదు.. కెనరా బ్యాంకు వద్ద సైతం ఆర్‌కామ్ ఇదే తరహాలో లంచాలిచ్చి రూ.1050 కోట్లకు పైగా రుణాలను పొందిన వైనంపైనా ఈడీ దృష్టి పెట్టినట్లు సమాచారం. రిలయన్స్ మ్యూచువల్ ఫండ్ సంస్థ బ్యాంకులు జారీ చేసే ఏటీ-1 (అడిషనల్ టైర్-1) బాండ్లలో రూ.2850 కోట్ల దాకా పెట్టుబడి పెట్టిందని.. అందుకు బదులుగా ఆయా బ్యాంకులు రుణాలు మంజూరు చేశాయని ('క్విడ్ ప్రో కో'గా) ఈడీ భావిస్తున్నట్టు విశ్వసనీయవర్గాల సమాచారం. కాగా.. ఈడీ సోదాలతో తమ వ్యాపార కార్యకలాపాలపై ఎలాంటి ప్రభావమూ పడలేదని రిలయన్స్ పవర్, రిలయన్స్ ఇన్‌ఫ్రా కంపెనీలు వేర్వేరు ప్రకటనలు చేశాయి. ఈడీ సోదాలకు సంబంధించి మీడియా కథనాల్లో పేర్కొంటున్న ఆరోపణలు రిలయన్స్ కమ్యూనికేషన్స్ లిమిటెడ్ (ఆర్‌కామ్) లేదా రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఆర్‌హెచ్‌ఎఫ్ఎల్) పదేళ్ల క్రితం జరిపిన లావాదేవీలకు సంబంధించినవని వెల్లడించాయి.

ఇదేం తీర్పు?

» నటుడు దర్శన్‌కు కర్ణాటక హైకోర్టు బెయిల్‌పై సుప్రీంకోర్టు ఆగ్రహం



బెంగళూరు, జూలై 24 (ఆంధ్రజ్యోతి): చిత్రదుర్గ రేణుకాస్వామి హత్య కేసులో కన్నడ నటుడు దర్శన్, ఇతర నిందితులకు బెయిల్ మంజూరుచేసిన హైకోర్టుపై సుప్రీంకోర్టు ఆగ్రహించింది. 'వివేకాన్ని వాడే హైకోర్టు ఈ ఆదేశాలు ఇచ్చిందా.?' అని ఘాటుగా ప్రశ్నించింది. న్యాయ విచక్షణాధికారం తీవ్రంగా దుర్వినియోగం అయిందని వ్యాఖ్యానించింది. బెయిల్ ఆదేశాలను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై నిర్ణయాన్ని సుప్రీంకోర్టు రిజర్వులో ఉంచింది. 'ఇలాంటి కేసుల్లో బెయిల్ ఇవ్వవచ్చా? హైకోర్టు చేసిన తప్పునే మేం కూడా చేయదలుచుకోలేదు. బెయిల్ తీర్పును ఇచ్చేముందు విచక్షణాధికారాన్ని కోర్టు ఉపయోగించిందో లేదో పరిశీలించాలని అనుకుంటున్నాం. అందువల్ల పిటిషన్‌పై తొందరపడి తీర్పు ఇవ్వడంగానీ, విడుదలకు లేక శిక్షలకు ఆదేశాలు ఇవ్వడంగానీ చేయబోం" అని న్యాయమూర్తులు జస్టిస్ జేబీ పర్దీవాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం స్పష్టం చేసింది. విచారణ సందర్భంగా.. దర్శన్, ఇతర నిందితులకు బెయిల్ ఇచ్చిన తీరును బెంచ్ తప్పుబట్టింది. "ప్రతి బెయిల్ తీర్పును హైకోర్టు ఇలాగే రాస్తుందా? ఈ కేసును హైకోర్టు చూసిన దృష్టి ఎక్కువగా మమ్మల్ని ఇబ్బంది పెట్టింది. సెషన్స్ కోర్టు జడ్జి అయితే అర్థం చేసుకోవచ్చు. కానీ, హైకోర్టు న్యాయమూర్తి ఇలాంటి పొరపాటు చేయడమేంటి? ఇంతేనా జడ్జి అవగాహన?. ఇది కుట్ర, హత్యలకు సంబంధించిన కేసు కావడంతో మా స్వరం కొంచెం కటువుగానే ఉంటుంది." అని బెంచ్ తెలిపింది. రేణుకాస్వామి హత్య కేసులో నటుడు దర్శన్, నటి పవిత్రాగౌడ, ఇతర నిందితులకు గత ఏడాది డిసెంబరు 13న కర్ణాటక హైకోర్టు బెయిల్ ఇచ్చింది. దీనిపై కర్ణాటక ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. విచారణ సందర్భంగా ఈ కేసులో పవిత్ర పాత్రపై సుప్రీంకోర్టు సీరియస్ అయింది. "అంతా మీవల్లే జరిగింది. మీరు అక్కడ లేకపోతే ఏ2 పట్టించుకునేవారుకాదు. ఏ2 స్పందించకపోతే మిగతావారూ పట్టించుకునేవారు కాదు. మొత్తం సమస్యకు మీరే కారణం." అంటూ ఆగ్రహించింది. దీనిపై పవిత్ర తరఫు న్యాయవాది స్పందిస్తూ.. "ఆమెకు (రేణుకాస్వామి నుంచి) అభ్యంతరకర మెజేస్‌లు వచ్చేవి. నేరుగా మాట్లాడిన కాల్ రికార్డులు లేవు. అపహరణ, హత్యతో ఆమెకు సంబంధం ఉన్నట్టు ఆధారాలు లేవు" అని వాదించారు. అయితే, తాము వాదనల లోతుల్లోకి వెళ్లదలుచుకోలేదని బెంచ్ స్పష్టం చేసింది. గార్డులు కిరణ్, పునీత్‌ల వాంగ్మూలాలను హైకోర్టు ఎందుకు తిరస్కరించిందని బెంచ్ నిలదీసింది. కర్ణాటక ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపించారు. కాల్ డేటా రికార్డులు, లొకేషన్ పిన్‌లు, దుస్తులపై, వాహనంలో దొరికిన డీఎన్ఏ, ఇతర ఆధారాలు వారిద్దరి వాంగ్మూలాలను ధ్రువీకరించాయని వాదించారు. సాక్ష్యాధారాల తీరుపై బెంచ్ పలు ప్రశ్నలు సంధించింది. "నిందితుల నుంచి మీరు మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. దాడి దృశ్యాలను దానిలో ఎలా బంధించారు?." అని ప్రశ్నించింది. దీనికి లూథ్రా బదులిస్తూ.. దాడి ఫొటోలు ఏ2కు ఫార్వర్డ్ అయ్యాయని, తనను కొట్టవద్దు అని హతుడు వేడుకొంటుండగా తీసిన ఫొటో కూడా అందులో ఉన్నదని తెలపగా, బెంచ్ విస్మయానికి గురయింది. "ఒకవైపు కొడుతున్నారు.. మరోవైపు ఫొటోకు పోజు ఇస్తున్నారు.. నిజంగా నమ్మలేకపోతున్నాం." అని వ్యాఖ్యానించింది. వారు తమ అభిమాన నటుడి కోసం ఏమైనా చేయడానికి సిద్ధంగా ఉండే దర్శన్ అభిమాన సంఘానికి చెందినవారని లూథ్రా వివరించారు. "ఇదో కిరాతక హత్య. సోషల్ మీడియాలో పోస్టు చేశారనే కారణంగా రేణుకాస్వామిని కిడ్నాప్ చేసి కిరాతకంగా హతమార్చారు. నిందితులు దర్శన్, పవిత్రగౌడ సహా అందరి కండిషన్ బెయిల్‌ను రద్దు చేయాలి" అని ఆయన కోరారు. కాగా, దర్శన్ తరఫు న్యాయవాది కపిల్‌సిబల్ మరో కేసును వాదించేందుకు వెళ్లడంతో లిఖితపూర్వక వాదనల కోసం వారంరోజుల గడువు ఇస్తున్నామని బెంచ్ తెలిపింది. దీంతో బెయిల్ రద్దు కావచ్చునని నిందితులలో భయం పట్టుకుంది. నిందితులకు వ్యతిరేకంగానే తీర్పు ఉంటుందనే అభిప్రాయం వ్యక్తమౌతోంది. 'డెవిల్' సినిమా షూటింగ్ కోసం నటుడు దర్శన్ థాయ్‌లాండ్‌కు వెళ్లిన విషయం తెలిసిందే.

నకిలీ ఓట్లను అనుమతించేదే లేదు

» ఓటర్ల తొలగింపు అబద్ధం: సీఈసీ

» బిహార్‌లో ప్రత్యేక సవరణకు సమర్థన

న్యూఢిల్లీ, జూలై 24: బిహార్లో ఓటర్ల జాబితాల ప్రత్యేక విస్తృత సవరణ(ఎస్ఐఆర్)ను ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్‌కుమార్ గట్టిగా సమర్థించుకున్నారు. నకిలీ ఓటర్లు ఓటేయడానికి అనుమతించే ప్రసక్తే లేదన్నారు. రాష్ట్రంలో అసలైన ఓటర్లను తీసివేస్తున్నామన్న విపక్షాల ఆరోపణలను ఖండించారు. ఈ ప్రక్రియను దేశవ్యాప్తంగా అమలు చేయబోతున్నట్లు ఆయన తాజాగా ప్రకటించారు. అయితే కర్ణాటకలో ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయని.. నూరు శాతం రుజువులున్నాయని.. ఒక నియోజకవర్గంలో వందలు, వేల అదనపు ఓటర్లను చేర్చారని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. అయితే నిరాధార ఆరోపణలు చేయొద్దని, రాజ్యాంగ సంస్థను బెదిరిస్తున్నారని ఈసీ ఆక్షేపించింది. కాగా, బిహార్లో ప్రత్యేక సవరణను నిరసిస్తూ ఇండియా కూటమి ఎంపీలు గురువారం పార్లమెంటు ద్వారం వద్ద వరుసగా నాలుగో రోజూ ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా రాహుల్ ఈసీపై విరుచుకుపడ్డారు. కర్ణాటకలో ఓ లోక్‌సభ నియోజకవర్గంలో ఓటర్ల జాబితాలో అక్రమాలు జరిగాయని ఆరోపించారు. దీనిపై 90 శాతం కాదు.. నూరు శాతం రుజువులు చూపిస్తామని తెలిపారు. అయితే.. రాహుల్ చేసిన ఆరోపణలను ఈసీ తీవ్రంగా ఖండించింది. నిరాధార ఆరోపణలు చేయడమే గాక.. రాజ్యాంగబద్ధ సంస్థ అయిన ఎన్నికల కమిషన్‌ను ఆయన బెదిరిస్తున్నారని విమర్శించింది.

జడ్జిల నియామకంలో జాప్యంపై విచారణ

» రెండు వారాల తర్వాత చేపట్టనున్న సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ, జూలై 24: జడ్జిల నియామకంపై కొలీజియం చేస్తున్న సిఫార్సులను ఆమోదించకుండా కేంద్ర ప్రభుత్వం జాప్యం చేస్తుండడాన్ని ప్రశ్నిస్తూ దాఖలైన వ్యాజ్యాలపై విచారణ జరిపేందుకు గురువారం సుప్రీంకోర్టు అంగీకారం తెలిపింది. రెండు వారాల తరువాత విచారణ చేపడుతామని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ కె.వినోద్ చంద్రన్‌ల ధర్మాసనం పేర్కొంది. ఈ పిటిషన్లను 2023లోనే లిస్టు చేశారని, అనంతరం ఆకస్మికంగా వాటిని జాబితా నుంచి తొలగించారని సీనియర్ న్యాయవాది అరవింద్ దాతర్, న్యాయవాది ప్రశాంత్ భూషణ్ ధర్మాసనం దృష్టికి తెచ్చారు.

నేటి నుంచి సీబీఎస్ఈ క్లస్టర్-7 కబడ్డీ పోటీలు

● హాజరుకానున్న వంద జట్లు

కరీంనగర్ స్పోర్ట్స్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): సెంట్రల్‌బోర్డ్‌ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ క్లస్టర్-7 కబడ్డీ పోటీలు శుక్రవారం నుంచి మూడు రోజులపాటు కరీంనగర్‌లోని వివేకానందసీబీఎస్ఈ రెసిడెన్షియల్ పాఠశాలలో ప్రారంభం కానున్నాయి. ఈపోటీల్లో క్లస్టర్-7లోని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాల నుంచి సుమారు 100జట్లు పాల్గొననున్నాయి. పోటీలను అండర్-14,-17,-19 విభాగాల్లో కేవలం బాలురకు మాత్రమే నిర్వహించనున్నారు. ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు పాఠశాలలోనే ఉచిత భోజన, వసతి సౌకర్యాలను ఏర్పాటుచేశారు. పోటీలను ఘనంగా నిర్వహించేందుకు మూడు కబడ్డీకోర్టులను మ్యాట్లతో ఏర్పాటుచేశారు. పోటీలను రాత్రి, పగలు నిర్వహించనున్నారు. అందుకు అవసరమైన ఫ్లడ్ లైట్లను ఏర్పాటు చేశారు. శుక్రవారం ఉదయం 9:30 గంటలకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించనున్నారు. ఈ ప్రారంభోత్సవానికి ప్రత్యేకఅతిథులుగా జిల్లాకబడ్డీ అసోసియేషన్‌చైర్మన్ వెలిచాల రాజేందర్ రావు, అధ్యక్షులు డాక్టర్ సీహెచ్ అమిత్‌కుమార్, జిల్లా యువజన క్రీడాశాఖ అధికారి వి శ్రీనివాస్‌గౌడ్ హాజరుకానున్నారు.

ఐటీఐ, ఏటీసీల్లో రెండో విడత అడ్మిషన్లు

● మొదలైన ఆన్‌లైన్ ప్రక్రియ

గణేశ్‌నగర్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐ, ఏటీసీల్లో రెండోవిడత అడ్మిషన్‌లప్రక్రియ బుధవారం నుంచి ప్రారంభమైనట్లు కరీంనగర్ ప్రభుత్వఐటీఐ ప్రిన్సిపాల్ కె అశోక్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వ ఐటీఐ కరీంనగర్‌లో ఎలక్ట్రీషియన్, ఎలక్ట్రానిక్, మెకానిక్, డ్రాఫ్ట్‌మన్ సివిల్, కంప్యూటర్ ఆపరేటర్ అండ్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్, డ్రెస్ మేకింగ్, వెల్డర్, మెకానిక్ ఆటో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, టెక్నీషియన్ స్మార్ట్ అగ్రికల్చర్, సీఎన్‌సీ మెషినింగ్ టెక్నీషియన్, వర్చువల్ అనాలిసిస్, డిజైనర్-ఫెమ్, మెకానిక్ ఎలక్ట్రిక్‌వెహికల్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్‌అండ్‌డిజిటల్ మాన్యుఫ్యాక్చరింగ్ టెక్నీషియన్, మానుఫ్యాక్చరింగ్ ప్రొసెస్‌కంట్రోల్‌అండ్ ఆటోమేషన్‌టెక్నీషియన్, ఇంజనీరింగ్ డిజైన్‌టెక్నీషియన్‌కోర్సుల్లో వెబ్‌సైట్ https://iti.telangana.gov.inద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:31-07-2025 ఉంటుందన్నారు.

డిగ్రీ ప్రవేశాలకు చివరి అవకాశం

● దోస్త్ స్పెషల్ ఫేజ్ నోటిఫికేషన్ విడుదల

గణేశ్‌నగర్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): డిగ్రీలో అడ్మిషన్ పొందేందుకు చివరి అవకాశంగా దోస్త్(డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్, తెలంగాణ) స్పెషల్ ఫేజ్ నోటిఫికేషన్‌ను ఉన్నతవిద్యామండలి జూలై24న విడుదలచేసినట్లు ఎస్సారార్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె రామకృష్ణ ఓ ప్రకటనలో తెలిపారు. దోస్త్ షెడ్యూల్ ప్రకారం ఆన్‌లైన్ ద్వారా జూలై 25నుంచి జూలై 31వరకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఆగస్టు3న స్పెషల్‌ఫేస్ అడ్మిషన్ల అలాట్మెంట్ ప్రకటిస్తారని తెలిపారు. ఆగస్టు6వరకు సీట్లుపొందిన విద్యార్థులు కళాశాలలో ఆన్‌లైన్ సెల్ఫ్‌రిపోర్టింగ్ పూర్తిచేసుకోవాలని సూచించారు. విద్యార్థి ఆన్‌లైన్ సెల్ఫ్‌రిపోర్టింగ్ చేయకపోయినా, కళాశాలలో సీసీ ఓటీపీతో రిపోర్ట్ చేయకపోయినా సీటు రద్దు అవుతుందని తెలిపారు. స్పెషల్ ఫేస్ అడ్మిషన్‌కు చివరి అవకాశం అని చెప్పారు. ఇప్పటివరకు మూడు విడతల్లో అడ్మిషన్ పొందని విద్యార్థులు ఎలాంటి రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించకుండా స్పెషల్ ఫేస్‌లో పాల్గొనవచ్చన్నారు. ఇదివరకు దోస్త్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోని విద్యార్థులు 400రూపాయల రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి స్పెషల్‌ఫేస్‌లో పాల్గొనవచ్చునని తెలిపారు.

కొనసాగుతున్న అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ అడ్మిషన్ల ప్రక్రియ

గణేశ్‌నగర్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం 2025-26 విద్యా సంవత్సరానికి డిగ్రీ మొదటి సంవత్సరం అడ్మిషన్లకు 13ఆగస్టు వరకు అవకాశం ఉందని ప్రభుత్వ మహిళాడిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.వరలక్ష్మి, కోఆర్డినేటర్ డా.మనోజ్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ ఓపెన్ స్కూల్, ఐటీఐ, డిప్లొమా విద్యార్థులు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్‌చేసి రశీదుపొందాలన్నారు. సమాచారం కోసం ఫోన్7382929755 నంబర్ ద్వారా సంప్రదించాలని తెలిపారు.

గురుకులాల్లో స్టీల్ పాత్రలు

● మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ● మల్లాపూర్ గురుకులం ఆకస్మిక తనిఖీ

● వర్షాకాలం నేపథ్యంలో శుభ్రతపై పలు సూచనలు



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న మంత్రి అడ్లూరి

ధర్మారం, జూలై 24 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గురుకుల పాఠశాలల్లో వంటలకు స్టెన్‌లెస్ స్టీల్ పాత్రలు అందిస్తామని ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. గురువారం మల్లాపూర్ గురుకుల పాఠశాల - కళాశాలను ఆయన తనిఖీచేశారు. కిచెన్ అపరిశుభ్రంగా ఉండడంపై అసహనం వ్యక్తం చేశారు. క్లీనింగ్ ఏరియాలో పూర్తిగా టైల్స్ వేయించాలని, అందుకు నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. కిచన్‌తో పాటు డైనింగ్ హాల్ శుభ్రంగా ఉండాలని ప్రిన్సిపాల్ దేవసేనను ఆదేశించారు. అనంతరం పాఠశాల పరిసరాలను పరిశీలించి వర్షాకాలంలో శుచి శుభ్రత పాటించాలన్నారు. డైనింగ్‌హాల్ చిన్నగా ఉండి విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని ఉపాధ్యాయుల అభ్యర్థన మేరకు పాఠశాల పాత బిల్డింగ్‌ను పరిశీలించి డైనింగ్‌ను పెంచేందుకు సానుకూలత వ్యక్తం చేశారు. పాఠశాలలో ఉదయం 7.30 గంటలకే అసెంబ్లీ ఉండడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని 9గంటలకు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని పాఠశాలసిబ్బంది మంత్రికి వినతిపత్రం అందజేయగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిశీలిస్తామని తెలిపారు. అనంతరం విద్యార్థులతో కలసి భోజనం చేస్తూ సౌకర్యాల గురించి విద్యార్థులను ఆరాతీశారు. పాఠశాలలో అన్నీబాగానే ఉన్నాయని విద్యార్థులు తెలుపడంపై మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థుల సంఖ్య ఎక్కువ ఉండడంతో మందులు సరిపోవడం లేదని మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ మంత్రి దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే కలెక్టర్ కోయ శ్రీహర్షతో ఫోన్‌లోమాట్లాడి సమస్యను వివరించారు. వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని మరోఇద్దరు హెల్త్‌వర్కర్స్‌ను పాఠశాలను విజిట్ చేయించాలని, విద్యార్థులకు సరిపడా మందులు అందజేయాలని కలెక్టర్‌కు సూచించారు. పాఠశాలలో నీటికొరతను దృష్టిలో ఉంచుకొని వెంటనే బోర్‌వెల్ వేయించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన అడ్లూరి అల్యూమినీయం పాత్రల్లో వంటకాలవల్ల విద్యార్థులకు అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగాఉన్న గురుకులాల్లో స్టీల్‌పాత్రలు అందిస్తామన్నారు.

పేదల కలలను సాకారం చేయడమే లక్ష్యం

గొల్లపల్లి: సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ ఉందని.. అందులో తాను మంత్రిగా ఉన్నానని నిరుపేదల కలలను సాకారం చేయడమే తన లక్ష్యమని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వికలాంగుల సంక్షేమ శాఖమంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తెలిపారు. గొల్లపల్లి మండలం ఆత్మకూర్ గ్రామంలో అత్తెన రాజమల్లు అనే నిరుపేద దివ్యాంగుడికి ప్రభుత్వం మంజూరుచేసిన ఇందిరమ్మ ఇంటి ప్రొసీడింగ్ పత్రాన్ని లబ్ధిదారుడి ఇంటికి వెళ్లి మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ తమ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీ మేరకు నిరుపేదల సొంతింటి కలను ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సాకారం చేస్తున్నామని, ఇదీ తమకు ఆత్మతృప్తిని కలిగిస్తోందన్నారు. పేదలు, అభాగ్యులు, బడుగు బలహీన వర్గాలవారికి తాను ఎల్లావేళలా వెన్నంటి ఉంటానని ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం గొల్లపల్లి మండలకేంద్రంలోని వైకుంఠధామాన్ని మంత్రి పరిశీలించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా శ్మశానవాటిక వరకు రహదారి నిర్మాణానికి మంత్రి హామీఇచ్చారు. కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, ఏఎంసీ చైర్మన్ భీమ సంతోష్, వైస్‌చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, తహసీల్దార్ వరందన్, ఎంపీడీవో రాంరెడ్డి, కాంగ్రెస్‌యూత్ మండలశాఖ అధ్యక్షులు పురంశెట్టి గౌతమ్ రాజు, కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులునేరెళ్ల మహేష్, రేవెళ్ల సత్యానారాయణ గౌడ్, కొంద్ర గంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ పామ్‌లో అంతరపంటలతో అదనపు ఆదాయం



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న డిప్యూటీ డైరెక్టర్ శేఖర్

గొల్లపల్లి, జూలై 24 (ఆంధ్రజ్యోతి): ఆయిల్‌పామ్‌సాగులో అంతరపంటల సాగు ద్వారా అదనపు ఆదాయం గడించవచ్చని రాష్ట్ర ఉద్యానవనశాఖ కార్యాలయం నుంచి జిల్లాకు పర్యవేక్షకఅధికారిగా నియమితులైన డిప్యూటీ డైరెక్టర్‌శేఖర్ రైతులకు సూచించారు. గురువారం గొల్లపల్లి మండలంలోని బీబీరాజ్‌పల్లె గ్రామంలో ఉద్యానవనశాఖ, లోహియా ఎడిబుల్‌ఆయిల్స్ ప్రైవేట్‌లిమిటెడ్ కంపెనీ సంయుక్త ఆధ్వర్యంలో ఆయిల్‌పామ్‌సాగు, వివిధ రకాల ఉద్యానవన పంటలు-పథకాలపై రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీడైరెక్టర్ శేఖర్ మాట్లాడుతూ 2025-26ఆర్థిక సంవత్సరంలో ఉద్యానవనశాఖ, లోహియాఎడిబుల్ ఆయిల్స్ కంపెనీ సంయుక్త ఆధ్వర్యంలో ఆయిల్‌పామ్ మొక్కలునాటే కార్యక్రమంను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయిల్‌పామ్ తోటలో అరటి, బొప్పాయి, వక్క, కోకో వంటి అంతరపంటల సాగుతో అదనపు ఆదాయాన్ని ఆర్జించవచ్చని తెలిపారు. ఆయిల్‌పామ్ మొక్కనాటిన మూడు సంవత్సరాల నుంచి దిగుబడి ప్రారంభమై 30 సంవత్సరాల వరకు నిరంతరాయంగా లాభాలు గడించవచ్చన్నారు. 1993ఆయిల్ పామ్ చట్టం ప్రకారం గెలలను ప్రభుత్వం నిర్ణయించిన ధరకే కంపెనీ కొనుగోలు చేస్తుందన్నారు. అనంతరం జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్యామ్‌ప్రసాద్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఆయిల్‌పామ్ సాగుపట్ల రైతులుఆసక్తి కనబరుస్తున్నారన్నారు. ఆయిల్‌పామ్‌తోపాటు మామిడి, అరటి, బొప్పాయి, జామ, డ్రాగన్ ఫ్రూట్, నిమ్మవంటి పండ్ల తోటల పెంపకానికి రాయితీ అందిస్తున్నామన్నారు. ఆసక్తిగల రైతులు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా సూచించారు. జిల్లాలోని రైతులంతా ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీసర్పంచ్ పెంచాల సుజాతతిరుపతి, మాజీఉపసర్పంచ్‌మాలోతు రాజేందర్ నాయక్, జిల్లా ఉద్యానవశాఖ అధికారి స్వాతి, ఏఈవోవంశీ, లోహియా జిల్లామేనేజర్ విజయ్‌భరత్, క్షేత్రస్థాయి సిబ్బంది, డ్రిప్ కంపెనీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

స్వల్పంగా పెరిగిన గోదావరి వరద

ధర్మపురి, జూలై 24 (ఆంధ్రజ్యోతి): ధర్మపురి వద్ద గోదావరి వరద గురువారం స్వల్పంగా పెరిగింది. గోదావరి ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీవర్షాల వల్ల చెరువులు, కుంటలు, వాగుల నుంచి ప్రవహిస్తున్న నీరు గోదావరి నదిలో కలుస్తోంది. దీంతో స్వల్పంగా గోదావరినది నీటిమట్టం పెరిగింది. గోదావరి వరదను ధర్మపురి సీఐ రాంనర్సింహారెడ్డి, ఎస్ఐ ఉదయ్‌కుమార్ పరిశీలించారు. గోదావరినది లోతుప్రదేశాలకు వెళ్లి స్నానాలు చేయవద్దని సూచించారు. నదీతీరానగల గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పశువులు, గొర్రెల కాపర్లు, చేపలు పట్టే మత్స్యకార్మికులు నదివైపు వెళ్లవద్దని హెచ్చరించారు. ఇన్‌చార్జి తహసీల్దార్ సుమన్ వరద పరిస్థితి గురించి ఉన్నతాధికారులకు సమాచారం అందించారు.

ఎస్సారార్ కళాశాలకు పుస్తకాల వితరణ



పుస్తకాలతో ఎస్సారార్ కళాశాల ప్రిన్సిపాల్,సిబ్బంది

గణేశ్‌నగర్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): శాతవాహన గ్రంథాలయం, శ్రీరాజరాజేశ్వరకళాశాల, కరీంనగర్‌కు శ్రీసుల్తాన్ చాంద్‌ట్రస్ట్, న్యూఢిల్లీ వారు రూ.15,05,000 విలువగల 3,212 పుస్తకాలను ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె రామకృష్ణ మాట్లాడుతూ విలువైన పుస్తకాలను కళాశాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. బుక్ బ్యాంక్ ద్వారా అందించిన ఈ పుస్తకాలు ప్రభుత్వ విద్యాసంస్థలకు, విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని టీజీసీటీఏ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కడారు సురేందర్‌రెడ్డి పేర్కొన్నారు. గ్రంథాలయ పాలకుడు డాక్టర్ జి కృష్ణారెడ్డి, ఉపప్రిన్సిపాల్ టి రాజయ్య, అటానమస్ కోఆర్డినేటర్ డాక్టర్ వి శ్రీనివాస్, డాక్టర్ బూర్లనరేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు జగిత్యాల క్రీడాకారిణి



వేముల శాన్వి

జగిత్యాల అర్బన్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): ఈనెల 25నుంచి 28తేదీ వరకు చండీఘడ్‌లో జరుగనున్న జతీయస్థాయి కబడ్డీపోటీలకు జగిత్యాల క్రీడాకారిణి వేములశాన్వి ఎంపికైనట్లు జిల్లాకబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్, కార్యదర్శి ఆరె తిరుపతి ఒకప్రకటనలో తెలిపారు. ఈనెల13న నిజామాబాద్ కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సీనియర్ కబడ్డీ పోటీల్లో వేములశాన్వి అత్యంత ప్రతిభకనబరిచి తెలంగాణ కబడ్డీజట్టుకు ఎంపికైంది.కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ బోగ ప్రవీణ్‌కుమార్, కార్యవర్గసభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

దివ్యాంగుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం


మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్


జైనాలో దివ్యాంగులకు ట్రై సికిల్స్ పంపిణీ చేస్తున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

ధర్మపురి, జూలై 24 (ఆంధ్రజ్యోతి): దివ్యాంగుల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. ధర్మపురి మండలంలోని జైనా గ్రామంలో కోడూరు నరేష్, కోడూరు సుధాకర్ అనే ఇద్దరు దివ్యాంగులకు గురువారం రెండు ట్రైసికిల్స్ ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ గతంలో జైనా గ్రామంలో పర్యటన కోసం వెళ్లిన సందర్భంగా ఇద్దరు దివ్యాంగులు పడుతున్న ఇబ్బందుల గురించి తనకు వివరించారన్నారు. వెంటనే స్పందించి జిల్లా అధికారులతో మాట్లాడి రెండు ట్రైసికిల్స్‌ను మంజూరు చేయించినట్లు ఆయన తెలిపారు. దివ్యాంగులకు అవసరమైన సాయం చేయాలని నిర్ణయించామని, ఇప్పటికే ఇచ్చిన మాట ప్రకారం తానే స్వయంగా వారి నివాసానికి వెళ్లి ట్రైసికిల్స్ అందించినట్లు ఆయన పేర్కొన్నారు. నిబంధనల ప్రకారం త్వరలోనే దివ్యాంగులు నరేష్, సుధాకర్‌కు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం ధర్మపురి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దివ్యాంగుల స్వయం ఉపాధి పథకానికి సంబంధించి ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి చెందిన ఆరుగురు లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ 50,000 చొప్పున మొత్తం మూడు లక్షల రూపాయల విలువైన చెక్కులను మంత్రి అందించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ బోనగిరి నరేష్, ధర్మపురి సీడీపీవో వాణిశ్రీ, ఎఫ్ఆర్‌వో కొండయ్య, ఐడీసీఎస్ సూపర్‌వైజర్లు కుసుమ, పవిత్ర, టీపీసీసీ సభ్యుడు, ధర్మపురి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సంగనభట్ల దినేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కుంట సుధాకర్, ఏఎంసీ వైస్‌చైర్మన్ సంగ నర్సింహులు, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు చిలుముల లక్ష్మణ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చీపిరిశెట్టి రాజేష్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ అర్బన్ కాలనీలో మౌలిక వసతులు కల్పిస్తాం

- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ మాకునూరి సంజయ్ కుమార్


అర్బన్ కాలనీ మ్యాప్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, ఆర్డీవో మధుసూదన్,అధికారులు

జగిత్యాల, జూలై 24 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ అర్బన్ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ మాకునూరి సంజయ్ కుమార్ అన్నారు. గురువారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో అర్బన్ హౌసింగ్ ఇందిరమ్మ కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సుమారు 20 వేల మంది నివాస సదుపాయం కోసమే అర్బన్ హౌసింగ్ ఇందిరమ్మ కాలనీ ప్రాజెక్టు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత మౌలిక వసతుల కల్పన కోసం రూ. 34 కోట్లను మంజూరు చేయగా నీళ్లు, నీళ్ల ట్యాంకులు, డ్రైనేజీ, సెప్టిక్ ట్యాంకులు, కరెంటు, స్తంభాలు, మెయిన్ రోడ్డులు తదితర వసతుల కోసం పనులు చేశామన్నారు. 4,520 ఇళ్ల కోసం అక్కడ నివసించే ప్రజలకు అత్యవసర మౌలిక సదుపాయాల కల్పనకు నిత్యం కృషి చేస్తున్నామన్నారు. విలీన ప్రాంతాలకు, అర్బన్ హౌసింగ్ ఇందిరమ్మ కాలనీలో మౌలిక వసతుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ. 20 కోట్లు ఇటీవల మంజూరు చేసిందని తెలిపారు. ఈ నిధులతో హాస్పిటల్, స్కూల్స్, కమ్యూనిటీ హాల్, పోలీస్ స్టేషన్, బస్టాండ్, అంగన్వాడి కేంద్రం, అర్బన్ హెల్త్ సెంటర్, పార్కులు, ఓపెన్ జిమ్ ఇలా అనేక సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందిరమ్మ అర్బన్ హౌసింగ్ కాలనీకి త్వరలోనే అన్ని విధాల మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. ప్రాథమిక సదుపాయాల కల్పనకు అవసరమైన స్థలాన్ని అధికారులు గుర్తించాలని కోరారు. మున్సిపల్ సీడీఎంఏ ద్వారా అనుమతి రాగానే టెండర్లు పిలుస్తామని వెల్లడించారు. అధికారులు ఆదిశగా పనులు చేపట్టాలని అన్నారు. కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీఓ మధు సూదన్, పీడీ హౌసింగ్ ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ స్పందన, తహసీల్దార్ రామ్మోహన్, సర్వే శాఖ డీఐ విఠల్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చెత్త వేరుచేసే విధానంపై అవగాహన

కోరుట్ల, జూలై 23 (ఆంధ్రజ్యోతి): తడి, పోడి, హానికర చెత్త వేరు చేసే విధానంపై మహిళలు అవగాహన కలిగి ఉండాలని మున్సిపల్ కమిషనర్ రవీందర్ అన్నారు. వంద రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మహిళ సంఘాల సభ్యులకు గురువారం అవగాహన కల్పించారు. పట్టణంలోని డంపిగ్ యార్డు వద్ద వివిధ వార్డులకు చెందిన మహిళ సంఘ సభ్యులకు డ్రై రీస్టోర్స్ కలెక్షన్ సెంటర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు తడి, పోడి, హనీకరం చెత్తను వేరు చేసే విధనంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, అధికారులు లక్ష్మీ, శివ, క్రాంతి, రాజేంద్రప్రసాద్, ఆశోక్, మహేష్, శ్రీరామ్, సంధ్య, గంగారాణి, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.


చెత్త వేరు చేసే విధానంపై అవగాహన కల్పిస్తున్న అధికారులు


వైద్య పరీక్షలు చేస్తున్న మండల వైద్యాధికారి అంజిత్‌రెడ్డి

పరిసరాల పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం

మెట్‌పల్లి రూరల్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని మండల వైద్యాధికారి డాక్టర్ అంజిత్‌రెడ్డి అన్నారు. స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని రంగారావుపేట గ్రామంలోని ఇంటింటికి సిబ్బందితో వెళ్లి బీపీ, షుగర్, వైద్య పరీక్షలు చేసి పరిసరాలు పరిశీలించి నిల్వ ఉన్న నీరును తొలగింప చేయించారు. ఇంటి పరిసరాల్లో ఉండే కొబ్బరి చిప్పలు, పాడైన టైర్లు, కూలర్లు, పూల కుండీలు, నీటి తొట్టిలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రకమంలో పంచాయతీ కార్యదర్శి కళ్యాణ్, ఏఎన్ఎం ప్రియదర్శిని, అంగన్‌వాడీ టీచర్ సుమలత, ఆశవర్కర్ మమత, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

వరినాట్లలో వలస కూలీలు

మల్యాల, జూలై 24(ఆంధ్రజ్యోతి): వరి నాట్లలో నానాటికీ వలస కూలీలు పెరిగిపోతున్నారు. ఇటీవల వెస్ట్ బెంగాల్, మహారాష్ట్ర నుంచి అధిక సంఖ్యలో వచ్చిన కూలీలు నాట్లు వేస్తున్నారు. మహారాష్ట్ర నుంచి వచ్చిన ఒక్కో బ్యాచ్‌లో 15 మంది మహిళలు, నలుగురు పురుష కూలీలు ఉండగా పశ్చిమ బెంగాల్ నుంచి పురుష కూలీలు వారం రోజులుగా మల్యాల మండలంలో వరి నాట్లు వేస్తున్నారు. వీరంత ఎకరాకు రూ.5వేల నుంచి రూ.5500 వరకు కూలీ తీసుకుంటుండగా ఒక్క రోజులో అయిదు ఎకరాలకు పైగా నాట్లు వేస్తున్నారు. ఇక్కడి ఏజంట్లు కొందరు ఆయా రాష్ట్రాల నుంచి కూలీలను తెప్పిస్తున్నారు. ఎకరాకు కొంత మేర వారి వద్ద కమీషన్ తీసుకుంటున్నారు.


నాట్లు వేస్తున్న వలస కూలీలు

బోధనలో నాణ్యత పెంచేలా..

(5వ పేజీ తరువాయి)

మరుగుదొడ్లు ఉన్నాయా... లేదా నిర్ధారించుకోవాల్సి ఉంది. సమావేశాలను విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా, కాంప్లెక్స్ క్లస్టర్ రిసోర్స్ పర్సన్ల సేవలను ఉపయోగించుకోవాలని జీవోలో పేర్కొన్నారు. ఉపాధ్యాయులు కాంప్లెక్స్ సమావేశాలకు హాజరయ్యే క్రమంలో పిల్లల పురోగతి, ఉత్తమ పద్ధతులు, వాటికి సంబంధించిన పూర్తి డేటాతో హాజరు కావాల్సి ఉంది.

● **నిరంతర వృత్తిపరమైన అభివృద్ధి...**

స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు నిరంతర వృత్తి పరమైన అభివృద్ధికి ఒకవేదికగా పనిచేస్తాయన్న అభిప్రాయాలున్నాయి. బోధనలో నాణ్యత పెరగడంతో పాటు విద్యార్థుల అభ్యసన ఫలితాలను బలోపేతం చేసేందుకు అవకాశం కలుగుతుంది. ఉపాధ్యాయుల అనుభవాలను పంచుకోవడం, ఉత్తమ పద్ధతుల మార్పిడి, భాగస్వామ్య అభ్యాసన సంస్కృతిని పెంపొందిస్తుంది. ఒకటి నుంచి ఐదు తరగతులను నిర్వహించే అన్ని సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు (ఎస్‌జీటీ) పాఠశాల సముదాయ సమావేశాలకు హాజరుకావాల్సి ఉంటుంది. ప్రాథమిక పాఠశాలల బోధనకు అంతరాయం కలగకుండా మొదటి రోజు 50 శాతం, రెండో రోజు మిగితా ఎస్‌జీటీలు హాజరు కావాల్సి ఉంది. ఆరో తరగతి నుంచి తొమ్మిదో తరగతులను నిర్వహిస్తున్న అన్నిపాఠశాలల సహాయకులు (స్కూల్ అసిస్టెంట్లు), భాషా పండితులు (ఎల్‌పీ) సంబంధిత సబ్జెక్టు పాఠశాల సముదాయ ప్రాంగణాల్లో నిర్వహించే కాంప్లెక్స్ సమావేశాలకు హాజరుకావాల్సి ఉంటుంది. మొదటి రోజు బాషా, రెండో రోజు బాషేతర టీచర్లు రావాల్సి ఉంటుంది. ప్రతీనెల రెండు కాంప్లెక్స్ సమావేశాలకు ఎంఈవోలు రెండు సార్లు తనిఖీ చేయాల్సి ఉంటుంది. సమావేశాల్లో ఉపాధ్యాయుల సూచనలను డాక్యుమెంట్ రూపంలో తయారు చేసి ఎస్‌సీఈఆర్టీ సమగ్ర శిక్ష శాఖలకు పంపించాలి. ప్రతీనెల 28వ తేదీన నిర్వహించే జిల్లా సమీక్ష సమావేశంలో కాంప్లెక్స్‌లో తమ దృష్టికి వచ్చిన అందరి అభిప్రాయాలను సీహెచ్ఎం, ఎంఈవోల ద్వారా డీఈవో సేకరించి సమాచారం అందించాల్సి ఉంటుంది.

ఏర్పాట్లు పూర్తి చేశాం



- రాము, జిల్లా విద్యాశాఖ అధికారి, జగిత్యాల

ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి రేపటి నుంచి జిల్లాలో స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను నిర్వహించనున్నాం. 1వ తరగతి నుంచి 5వ తరగతి, ఆరో తరగతి నుంచి తొమ్మిదో తరగతులకు సంబంధించి ప్రైమరీ, సబ్జెక్టు కాంప్లెక్స్ సమావేశాలకు వందశాతం, హాజరయ్యేలా జాగ్రత్తలు వహించాము. ఈ ఏడాది జూలై, ఆగస్టు, సెప్టెంబరు, నవంబరు, డిసెంబరు, వచ్చే సంవత్సరం జనవరి, ఫిబ్రవరి నెలలో 25వ తేదీ వరకు సమావేశాలు జరుగుతాయి.

చివరి విడత దోస్త్ షెడ్యూల్ విడుదల

జగిత్యాల అర్బన్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): 2025-2026 విద్యా సంవత్సరానికి గాను డిగ్రీలో అడ్మిషన్ పొందేందుకు రూపొందించిన దోస్త్ చివరి షెడ్యూల్‌ను ఉన్నత విద్యా మండలి అధికారులు విడుదల చేశారని జగిత్యాల మహిళా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె రామకృష్ణ, దోస్త్ కన్వీనర్ జి చంద్రయ్య ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు జూలై 25 నుంచి 31వ తేదీ వరకు వెబ్ ఆప్షన్ల ద్వారా కళాశాలలను ఎంపిక చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఆగస్టు 3 న స్పెషల్ అడ్మిషన్‌లు అలాట్మెంట్ ప్రకటిండం జరుగుతుందని తెలిపారు.

నాటు సారా తయారు చేస్తే చర్యలు

జగిత్యాల క్రైం, జూలై 24 (ఆంధ్రజ్యోతి): నాటు సారా తయారీ, అక్రమ రవాణాచేస్తే చర్యలు తప్పవని జగిత్యాల ఎక్సైజ్ సీఐ సర్వేశ్వర్ హెచ్చరించారు. జగిత్యాల పట్టణంలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన ముస్కు శిరీష అనే మహిళ నాటుసారా విక్రయిస్తూ ఎక్సైజ్ పోలీసులకు గతంలో పట్టుపడగా ఏడాది కాలానికి బైండోవర్ చేశారు. శిరీష తన బైండోవర్‌ను అతిక్రమించి నాటు సారా విక్రయిస్తూ గురువారం పోలీసులకు పట్టుబడింది. తహసీల్దార్ ఎదుట హాజరుపరుచడంతో రూ. 25వేల జరిమానా విధించినట్లు సీఐ పేర్కొన్నారు.

మాజీ మంత్రి జీవన్‌రెడ్డి పరామర్శ

రాయికల్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని భూపతిపూర్ గ్రామానికి చెందిన ముస్కు రాజమ్మ, జీకూరి లక్ష్మీ, కట్కాపూర్ గ్రామానికి చెందిన చింతలపెల్లి అంతమ్మ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబసభ్యులను మాజీ మంత్రి జీవన్‌రెడ్డి గురువారం పరామర్శించారు. మూటపల్లి గ్రామానికి చెందిన ఏనుగు సురేష్, ఏనుగు వర్షిలకు శస్త్రచికిత్సలు కాగా వారిని పరామర్శించారు. ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపి రాజరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మహేందర్ గౌడ్, కొయ్యడి మహిపాల్, మండ రమేష్, సుధాకర్ రెడ్డి, జక్కుల సాగర్, ఎల్లాల రాజేందర్, ఏలేటి రాజేందర్, కడుక రాజ్, హరీష్, విష్ణు, ఏనుగు హన్మాండ్లు, గంగాధర్, చిన్న రాజరెడ్డి ఉన్నారు.

తల్లిదండ్రులను విస్మరిస్తే జైలుకే

మెట్‌పల్లిటౌన్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): వయోవృద్ధులైన తల్లిదండ్రుల పోషణ, సంరక్షణ బాధ్యత పిల్లలదేనని విస్మరిస్తే శిక్షర్హులని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ రాష్ట్రకార్యదర్శి హరి ఆశోక్‌కుమార్ అన్నారు. గురువారం మెట్‌పల్లి డివిజన్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంఘ కార్యాలయం(కళానగర్)లో వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టంపై అవగహన సమావేశంను నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షుడు పీసీ హన్మంతరెడ్డి, ప్రకాష్ రావు, ఎండీ యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్‌రావు, మెట్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు ఓజ్జల బుచ్చిరెడ్డి, కార్యదర్శి సొడాల కమలాకర్, కోశాధికారి వెల్ముల ప్రభాకర్‌రావు, ఉపాధ్యక్షుడు మద్దెల స్వామి, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి గంటేడి రాజ్‌మోహన్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల సంబరాలు

కథలాపూర్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కలికోట సూరమ్మ చెరువ కుడి, ఎడమ కాలువల నిర్మాణాల కోసం భూసేకరణకు ప్రభుత్వం రూ. 10కోట్లు విడుదల చేయడంపై గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. భారీ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే, విప్ ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఏఎంసీ చైర్మన్ పూండ్ర నారాయణరెడ్డి, మండల అధ్యక్షుడు కాయితి నాగరాజు, పీసీసీ కార్యవర్గ సభ్యుడు తొట్ల అంజయ్య, ఎగ్యారపు శ్రీహరి, జవ్వాజి రవి, ముదాం శేఖర్ ఉన్నారు.


సీఎం, మంత్రుల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

● సంక్షిప్తం..

భీమారం: మండలంలోని మన్నెగూడెం గ్రామంలో లబ్ధిదారులకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి నరేష్ రెడ్డి గురువారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన పడాల గంగరాజనకు రూ.లక్ష, అందె అరుణ్ కుమార్‌కు రూ.60 వేలు, సుధవేని రాజన్నకు రూ.25 వేలు, కొత్తపెల్లి అనురాధకు రూ.23 వేలు విలువ గల చెక్కులను పంపిణీ చేశారు.

మల్లాపూర్: మండలంలోని వీవీరావుపేట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు హ్యాండ్ వాష్, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంఎల్‌హెచ్‌పీ శైలజ, ఏఎన్ఎం కోమల, పాఠశాల ఇన్‌చార్జి జలపతిరెడ్డి పాల్గొన్నారు.

ధర్మపురి: పట్టణంలోని కూరగాయల మార్కెట్‌లో 150 మంది క్రయ, విక్రయదారులకు షుగర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించినట్లు లయన్స్ క్లబ్ పట్టణ అధ్యక్షులు మామిడాల రవీందర్ తెలిపారు.

మెట్‌పల్లి టౌన్: పట్టణంలో నిర్మిస్తున్న ఇంకుడు గుంతలను మున్సిపల్ కమిషనర్ టి మోహన్ పరిశీలించారు. ఈ సందర్భంగా పట్టణంలోని 8వ వార్డులో ప్రజలతో కలిసి పారిశుధ్య పనులను, ఇంకుడు గుంతల నిర్మాణాలను ఆయన పరిశీలించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, సిబ్బంది పాల్గొన్నారు.

బీర్‌పూర్: మండలకేంద్రంలోని మండల ప్రజాపరిషత్ పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్న చెరుపూరి రేవంత్ యాదవ్ అనే విద్యార్థి ఆరు విభాగాల్లో పాల్గొని రాష్ట్రస్థాయి క్రీడాపోటీలకు ఎంపికయ్యాడు. పాఠశాల హెచ్ఎం జూపాక సుదర్శన్ రేవంత్‌యాదవ్‌కు సన్మానించారు. కార్యక్రమంలో పీడీలు లక్ష్మణ్, ధరణి మంజుల, టీచర్లు రమాదేవి, నాగరాణి, స్వరూప, లలిత, మౌనిక పాల్గొన్నారు.

జగిత్యాల క్రైం: జిల్లా కేంద్రంలోని వాసవీ మాత ఆలయంలో ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ పూజలు నిర్వహించారు.

జగిత్యాల అర్బన్: మండలంలోని మోరపల్లిలో విద్యుదాఘాతంతో మరణించిన ఇరుగుదిండ్ల వంశీ భౌతికకాయాన్ని మాజీ మంత్రి జీవన్‌రెడ్డి సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

● సుతారి సంఘ నిర్మాణ కార్మికులు ఐక్యంగా ఉండాలని భారత మజ్దూర్ సంఘం సుతారి భవన నిర్మాణా కార్మిక సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ములాస పపు రాజన్న పిలుపునిచ్చారు. భారత మజ్దూర్ సంఘ్ ఆవిర్భావ వేడుకలను జిల్లా కేంద్రంలోని సుతారి సంఘం భవనంలో నిర్వహించారు.

● జాతీయ రహదారి 563 నిర్మాణంలో ఇప్పటి వరకు భూసేకరణ కూడా చేపట్టకపోవడంపై జగిత్యాల మున్సిపల్ మాజీ కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ కేంద్ర రోడ్డు రవాణా శాఖా మంత్రి నితిన్ గడ్కరీకి విన్నవిస్తు లేఖ రాశారు.

కొడిమ్యాల: పొలాస ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం నూతన ఏడీఆర్‌గా బాధ్యతలు స్వీకరించిన శర్మను గురువారం సీనియర్ రైతులు, వ్యవసాయ విశ్వ విద్యాలయం సలహా మండలి మాజీ సభ్యుడు వెల్ముల రాంరెడ్డి, బోయినపల్లి మాజీ జడ్పీటీసీ పులి లక్ష్మీపతిగౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. సీనియర్ రైతులు మాట్లాడుతూ వర్షాకాలంలో నువ్వు, వేరుశనగ పంటలను పండించే ప్రయోగాలను చేయాలని కోరారు.

స్థానిక ఎన్నికల్లో విజయబావుటా ఎగురవేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న రాచకొండ యాదగిరి బాబు

రాయికల్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయబావు టా ఎగురవేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రాచకొండ యాదగిరి బాబు అన్నారు. రాయికల్ పట్టణంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం గురువారం నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు పార్టీ పటిష్టత కోసం పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు ఆకుల మహేష్, ప్రధానకార్యదర్శి సాయిరాజ్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు కుర్మ మల్లారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ముత్యంరెడ్డి, మహిళామోర్చా జిల్లా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇబ్రహీంపట్నం మండలంలో బీజేపి జెండా ఎగరవేయాలని బీజేవైఎం నేత, స్థానిక సంస్థల ఎన్నికల బీజేపీ ఇబ్రహీంపట్నం మండల ఇన్‌చార్జి దోనికెల నవీన్ అన్నారు. గురువారం స్థానిక గూడేటిరెడ్డి సంఘం భవనంలో భారతీయ జనతా పార్టీ ఇబ్రహీంపట్నం మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు బాయి లింగారెడ్డి, మండల కన్వీనర్ వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులు వెంకటేష్ యాదవ్. రణధీర్, శ్రీధర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గంప శీను అనిల్, నవీన్, బత్తుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

మెట్‌పల్లి రూరల్: గ్రామాల్లో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతీఒక్కరు పనిచేయాలని బీజేపీ మండలాధ్యక్షుడు కొమ్ముల రాజుపాల్‌రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని వెల్లుల్ల గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మారు జనార్దన్‌రెడ్డి, నాయకులు జంగిటి శ్రీధర్, పీసు రాజేందర్‌రెడ్డి, ఏలేటి శ్రీనివాస్, కోసగంటి మహేష్, వడ్డేపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలి

వెల్గటూర్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత నాణ్యమైన విద్యను మరియు బెస్ట్ అవైలేబుల్ స్కూల్ విద్యార్థులకు ఫీజులు అందించాలని గురువారం ధర్మారం బుద్ధ ఫంక్షన్ హాల్‌లో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషనర్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు దళిత సంఘాల నాయకులు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన సానుకూలంగా స్పందించి పరిశీలిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షుడు కుశనపల్లి రవి, మాల సంఘం జేఏసీ జిల్లా అధ్యక్షుడు దేవి రాజలింగు, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బొల్లి నందయ్య, సుంచు మల్లేశం, వికలాంగుల హక్కుల దండోరా మండల అధ్యక్షుడు గుమ్మడి రమేష్, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గజ్జెల రాజేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన వైద్యకళాశాల ప్రిన్సిపాల్

జగిత్యాల అర్బన్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): ఇటీవల బదలీపై వచ్చిన జగిత్యాల జిల్లా ప్రధానాసుపత్రి సూపరింటెండెంట్ జి మూర్తి, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ జి షర్మిల వేర్వేరుగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను గురువారం కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్ప గుచ్ఛం అందించారు. కార్యక్రమంలో ఆర్ ఎంవోలు విజయ్‌రెడ్డి, డాక్టర్ సుమన్ మోహన్, డాక్టర్ సుధీర్ పాల్గొన్నారు.

విద్యుత్ బ్రేకర్ల ఏర్పాటు

మల్యాల, జూలై 24 (ఆంధ్రజ్యోతి): మండంలోని ఒద్దుట్ల సబ్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన బ్రేకర్‌ను ట్రాన్స్‌కో డీఈ అన్నాడి రాజిరెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సరఫరాలో అంతరాయం నివారణకు బ్రేకర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఏడీఈ మహేందర్, ఏఏఈ శ్రీనివాస్ విద్యుత్ లైన్‌మెన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో ప్రాధాన్యం ఇవ్వాలి

రాయికల్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని బీసీ ఐక్యత సంఘం నాయకులు అన్నారు. మండలంలోని ఇటిక్యాలలో గురువారం స్థానిక సంస్థల ఎన్నికలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీలు ఏ పార్టీలో ఉన్నా గెలిపించుకోవాలని తీర్మానించారు.

అర్హులైన వారు బీమా కలిగి ఉండాలి

కొడిమ్యాల, జూలై 24(ఆంధ్రజ్యోతి) : అర్హులైన ప్రతి ఒక్కరు బీమా కలిగి ఉండాలని జిల్లా లీడ్ బ్యాంక్ ఎఫ్ఎల్‌సీ కోట మధుసూదన్ కోరారు. గురువారం మండలంలోని పూడూర్ గ్రామంలో భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ సేవల విభాగం, జిల్లా లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో సెంట్రింగ్ వర్కర్స్‌కు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో మధుసూదన్ మాట్లాడారు. ఏదైనా బ్యాంక్, పోస్టాఫీస్‌లో ఖాతా కలిగి 18సంవత్సరాల నుంచి 70సంవత్సరాలలోపు ఉన్న వారంతా ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి సురక్షా బీమా యోజనకు అర్హులన్నారు. సహజ మరణం, ప్రమాద వశాత్తు మరణం సంభవిస్తే నామినీకి రెండు లక్షల రూపాయలు అందుతాయన్నారు. అవయవం కోల్పోతే లక్ష రూపాయలను జమచేస్తారన్నారు. అనంతరం పలువురికి ఇన్సూరెన్స్ నమోదు పత్రాలను అందించారు. పూడూర్ మాజీ సర్పంచు బండ లింగారెడ్డి, చైతన్య సెంట్రింగ్ వర్కర్స్ సంఘం నాయకులు బాబు, అంజయ్య, నారాయణ, మధు, రాజు, మల్లేశం ఉన్నారు.

ఘనంగా మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు


వరి నారుతో కేటీఆర్ పేరు రాసిన మహిళా కూలీలు

జగిత్యాల క్రైం/గొల్లపల్లి/రాయికల్/సారంగాపూర్ /ధర్మపురి/మల్యాల/కొడిమ్యాల /పెగడపల్లి/కథలాపూర్/మల్లాపూర్/కోరుట్ల/భీమారం/మెట్‌పల్లిటౌన్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే తారక రామారావు జన్మదిన వేడుకలను మాజీ జడ్పీ చైర్ పర్సన్ వసంత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అదే విధంగా జిల్లాలోని ఆయా మండల కేంద్రాల్లో బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు కేటీఆర్ జన్మదిన వేడుకలను నిర్వహించారు.

అభిమానం చాటుకున్న మహిళా కూలీలు

పెగడపల్లి: మండలంలోని రామబద్రునిపల్లి గ్రామ మహిళా కూలీలు మాజీ మంత్రి కేటీఆర్‌పై అభిమానాన్ని చాటుకున్నారు. గురువారం కేటీఆర్ జన్మదినం పురస్కరించుకుని పొలంలో వరి నారు వేయడానికి వెళ్లిన మహిళా కూలీలు పొలంలో వరి నారుతో కేటీఆర్ పేరు రాసి ఆయనపై తమకు గల అభిమానాన్ని చాటుకున్నారు. బీఆర్ఎస్ నాయకులు మల్లారెడ్డి, రాజేశ్వర్‌రావు, సత్యనారాయణరెడ్డి, నరేందర్ రెడ్డి, తిరుపతి తదితరులు మహిళలను అభినందించారు.

ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సన్నద్ధంగా ఉండాలి


కార్యకర్తలు, నాయకులతో మాట్లాడుతున్న దావ వసంత

జగిత్యాల అర్బన్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చిన కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత కార్యకర్తలకు పిలునిచ్చారు. గురువారం జగిత్యాల మండలం కల్లెడ, తక్కలపెల్లి, సంగంపెల్లి, సోమన్‌పెల్లి, గుల్లపేట, హబ్సీపూర్, పొలాస, గుట్రాజ్‌పల్లి గ్రామాల్లో ముఖ్య నాయకులు కార్యకర్తలతో సమావేశం అయ్యారు. ఆయా గ్రామాల్లో వసంత మాట్లాడు తూ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎండగట్టాలని సూచించారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆనందరావు, ప్యాక్స్ చైర్మన్‌లు సందీప్ రావు, మహిపాల్ రెడ్డి మాజీ సర్పంచ్‌లు జక్కుల తిరుపతి, బుర్ర ప్రవీణ్, కమాలాకర్‌రావు గంగాధర్, గంగన్న పాల్గొన్నారు.

బీర్‌పూర్: రాబోయే రోజుల్లో నిర్వహించే స్థానిక సంస్థల ఎన్నికలకు అందరూ సిద్ధంగా ఉండాలని జిల్లా మాజీ జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత అన్నారు. బీర్‌పూర్ మండలకేంద్రంలో బీఆర్ఎస్ నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నేరెళ్ల సుమన్ గౌడ్, మాజీ జడ్పీటీసీ కొల్ముల రమణ, రాజేశం, రామన్న, జితేందర్, శ్రీనివాస్, రామచంద్రం ఉన్నారు.

షుగర్ ఫ్యాక్టరీ తెరిపించాలి

కోరుట్ల రూరల్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): కోరుట్ల నియోజకవర్గంలోని ముత్యంపేట షుగర్ ప్యాక్టరి తెరింపించి రైతుల ఇబ్బందులు తొలగించాలని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి మానుక ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని మున్సిపల్ పరిధిలోని ఎఖీన్‌పూర్ గ్రామ శివారులోని టీడీపీ కార్యాయలంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. నాయకులు రాజగణేష్, పాతర్ల విజయ్, ఎండీ రఫీయెద్దిన్, మహదేవ్, బాలే మారుతి, ఎనుగందుల శ్రీనివాస్, ఎండీ షాదూల్లా, చందు, మాధవరెడ్డి, రాజేందర్, నదీమ్, సిద్దు, సందీప్, అసిఫ్, బాలే మారుతి, దివ్య, జ్యోతి, పద్మ, మాలశ్రీ, శాంతి పాల్గొన్నారు.